
# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 9, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## పోషణ పక్షం విజయవంతం చేయాలి



16లో.. కలెక్టర్ పమేలా సత్పతి

2 లో..



# కర్రెగుట్టపై బాంబులు అమర్చాం


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

### ప్రజలు వేట పేరుతో కర్రెగుట్టపైకి రావద్దు
### మావోయిస్టు నేత శాంత

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: వేట పేరుతో కర్రెగుట్టపైకి రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వెంకటాపురం -వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత మంగళవారం పత్రికలకు ..



# సత్ఫలితాలు ఇస్తున్న లోన్ వరాటు ఆపరేషన్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దంతెవాడ జిల్లాలో పోలీసులు, పారామిలటరీ బలగాలు నిర్వహిస్తున్న నక్సల్ నిర్మూలన ప్రచారం లోన్ వరటు (కమ్ బ్యాక్ హోమ్) సత్ఫలితాలు ఇస్తుంది. ఈ ప్రచారం స్ఫూర్తితో తాజాగా ముగ్గురు రివార్డ్ మావోయిస్టు నేతలతో సహా మొత్తం 26 మంది మావోయిస్టులు దంతెవాడ డిఆర్‌జి కార్యాలయం వద్ద లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డీఐజీ దంతెవాడ రేంజ్ కమ్లోచన్ కశ్యప్, ఎస్పీ గౌరవ్ రాయ్‌లు మాట్లాడుతూ ... లొంగిపోయిన వారిలో ప్రముఖుడు రాజేష్ కశ్యప్ ఉన్నాడని, అతను అమడై ఏరియా జోన్ మిలిషియా కమాండర్‌గా చురుకుగా ఉన్నాడని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అతనిపై రూ.3 లక్షల రివార్డును ప్రకటించిందని వెల్లడించారు. అదేవిధంగా గంపూర్ ఆర్పీసీ జనతన సర్కార్ ప్రెసిడెంట్ అయిన కోసా మాద్వి (రూ.1 లక్ష రివార్డ్), బెచాపాల్ ఆర్పీసీ సీఎన్ఎం సభ్యుడు ..

**తాజాగా దంతెవాడలో 26 మంది మావోయిస్టులు లొంగుబాటు**

**లొంగిపోయిన వారిలో రివార్డు కలిగిన ముగ్గురు మావోయిస్టు నేతలు**

**ఇప్పటి వరకు లొంగిపోయిన 953 మంది మావోయిస్టులు**

**వివరాలు వెల్లడించిన డీఐపీ కమ్లోచన్‌కశ్యప్, దంతెవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్**

2 లో..

# ప్రజల అభ్యున్నతే నా లక్ష్యం



16లో పూర్తి...

### రోడ్డు పనులను ప్రారంభించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్

కొడిమ్యాల, ప్రభాతవార్త: కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని విధాల అభివృద్ధి చేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం రోజున కేంద్ర ప్రభుత్వ నిధులు 65 లక్షల రూపాయలతో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో చేసిన అభివృద్ధి పనులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఎన్నికల తర్వాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్య యమని స్పష్టం చేశారు. ముందుగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు మండలంలోని పూడూరు బస్టాండ్ నుండి కొడిమ్యాల అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు.

# 10వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఐకెపి సిసి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మంగళవారం ఎసిబి కరీంనగర్ జిల్లా డిఎస్పి రమణమూర్తి, ఆయన సిబ్బంది ఆధ్వర్యంలో వలపన్ని, ఐకెపిలో సిసిగా పనిచేస్తున్న పసరకోండ సురేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సంఘటన హుజురాబాద్ నియోజకవర్గంలో సంచలనం రేపింది. ఎసిబి డిఎస్పి రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారంగా జమ్మికుంట మండలంలోని కోరపల్లి క్లస్టర్‌గా, గ్రామ సమాఖ్య సంఘాలు ఐకెపి కమ్యూనిటీ కో ఆర్డినేటర్ పసరకోండ సురేష్ క్లస్టర్‌గా 9మంది విఓఎలు పనిచేస్తున్నారు.

2 లో..



## 10వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఐకెపి సిసి

మొదటి పేజీ తరువాయి..



అందులో భాగంగానే పెద్దంపల్లి గ్రామానికి చెందిన దొడ్డె స్వప్న ఆ గ్రామం నుండి ఐకెపి గ్రామ సమాఖ్య సంఘ నాయకురాలిగా గత నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తుంది. ప్రభుత్వం వీరికి గౌరవ వేతనంగా నెలకు 5వేల రూపాయలు చెల్లిస్తూ ఉంటుంది. ఎప్పుడు 9గ్రామాల పరిధిలో విఓఎలకు వేతనాలు వచ్చిన క్లస్టర్ కో ఆర్డినేటర్ సురేష్ అందరిని అనేక అగచాట్లకు గురిచేస్తూ, 10వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఉంటాడు. అందులో భాగంగానే ఇటీవల దోడ్డె స్వప్నకు ప్రభుత్వం నుండి వేతనం వచ్చి చాలా రోజులు అవుతున్న సురేష్ జీతం డబ్బులు ఇవ్వమంటే గత సంవత్సరం పాతవి 10వేలు, ఈ సంవత్సరం 10వేలు మొత్తం 20వేల ఇస్తేనే జీతం ఇస్తానంటూ మొండికేయడంతో గత 15రోజులు క్రితం జమ్మికుంట



పట్టణంలోని ఓ బ్యాంకు వద్ద సురేష్‌కు 4వేల రూపాయలు అప్పగించడం జరిగింది. నేను ఇద్దరు ఆడపిల్లలు ఉన్న కుటుంబీకురాలిని, దయచేసి నా దగ్గర ఇక సొమ్ములు లేవు అని బ్రతిమాలినప్పటికి సురేష్ కనికరించకుండా మిగతా 16వేల రూపాయలు తీసుకువస్తేనే నీకు జీతం వస్తుందని మొండికేసి ఇబ్బందులకు గురి చేయడంతో దోడ్డె స్వప్న జిల్లా ఎసిబి అధికారులను ఆశ్రయించినట్లు ఆమె విలేకరులకు వెల్లడించారు. అధికారులు సూచించిన విధంగా మంగళవారం 8వతేది 11-12 గంటల ప్రాంతంలో ఐకెపి కార్యాలయంలో ఉన్న సీసీ సురేష్ విఓఎ దోడ్డె స్వప్న 10వేల రూపాయలు లంచం ఇస్తుండగా, ఎసిబి డిఎస్పి రమణమూర్తి, ఆయన సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుబడ్డ సురేష్ నుండి, ప్రత్యేక్ష సాక్షుల నుండి వాగ్మూలం తీసుకున్న ఎసిబి అధికారులు సురేష్‌పై కేసు నమోదు చేసి, పట్టుబడ్డ సొమ్ము అక్కడి అధారాలను విలేకరులకు డిఎస్పి రమణమూర్తి వెల్లడించారు. కరీంనగర్ ఎసిబి కోర్టులో హాజరుపర్చి, జైలుకు పంపిస్తామని డిఎస్పి రమణమూర్తి వెల్లడించారు. ఆయన వెంట నలుగురు ఎసిబి అధికారులు ఉన్నారు.

### హుజురాబాద్ డివిజన్‌లో ప్రతియేట ఎసిబి అధికారులకు పట్టుబడుతున్న అధికారులు..

ప్రభుత్వ వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం అనగానే.. పెద్ద నేతల సహాకారం, లక్షలాది రూపాయల ముడుపులు అప్పజెప్పి, హుజురాబాద్ డివిజన్‌కు తరలివస్తున్నారు. వ్యాపార కేంద్రాలైన జమ్మికుంట, హుజురాబాద్ మండల కేంద్రాలలో పలు శాఖల అధికారులు వారి ఉద్యోగాలకోసం పోటీపడి ఇక్కడ ఉద్యోగం చేయడానికి వస్తున్నారు.




జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో ఇప్పటికి ఇద్దరు తహసిల్దార్లు రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబికి పట్టుబడగా, ఇల్లందకుంటలో మరో తహసిల్దార్ ఎసిబి అధికారులకు చిక్కాడు. వీణవంక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఒక సబ్ ఇన్స్పెక్టరే ఎసిబి అధికారులకు పట్టుబడడం కలకలం రేపింది. వీణవంకలో ఒక కానిస్టేబుల్ లంచవతరం ఎత్తడంతో అక్కడ కానిస్టేబుల్‌ను పట్టుకోవడానికి ఎసిబి అధికారులు ఎన్ని ఎత్తులు వేసిన జారిపోయాడు. కొద్ది నెలల క్రితం కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి సారిగా హుజురాబాద్ ఆర్టిసీ డిపో మేనేజర్ ఎసిబి అధికారులకు పట్టుబడడం కరీంనగర్ రీజియన్‌లోనే చర్చాంనీయాంశంగా మారింది. గతంలో హుజురాబాద్‌లో సబ్ రిజిస్ట్రర్, అర్డివో కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్, ఇంజనీరింగ్ కార్యాలయంలో ఒక ఎఈ ఎసిబి అధికారులకు పట్టుబడడం ఈ ప్రాంతానికి మాయని మచ్చలాగా మారిపోయింది. కమలాపూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ ఎసిబికి పట్టుబడడంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో హుజురాబాద్ డివిజన్ ఆవినీతి వలయంలో మునిగి తేలుతున్నదని, ఇక్కడ ప్రాంత ప్రజలు అధికారుల దోపిడికి గురవుతున్నారని గతంలో ఇంటలిజెన్స్ వర్గాలు ప్రభుత్వానికి సంకేతాలు ఇచ్చినప్పటికి ఈ ప్రాంతం మీద దృష్టి పెట్టిన ప్రభుత్వాలు కరువైపోయాయి. ప్రజల రోదనలు చూడలేక ఎసిబి అధికారులు అప్పడప్పుడు హుజురాబాద్ డివిజన్‌లో దాడులు చేస్తుండడంతో దోపిడి నుండి ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

## కర్రెగుట్టపై బాంబులు అమర్చాం

మొదటి పేజీ తరువాయి..

విడుదల లేఖలో పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తూనే ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని మాట్లాడారని, ప్రజా పాలన అని చెప్పి ప్రజలు సమస్యలపై అనేక దరఖాస్తులు తీసుకుని అవి ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదని, ప్రత్యేక తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడి ప్రాణత్యాగం చేసి సాధించుకున్నారని,సామ్రాజ్యవాదుల దళారి నిరంకుశ పెట్టుబడిదారుల భూస్వాముల ప్రయోజనాలను నెరవేర్చడానికి రైతుల భూములను, ప్రజల భూములను, ఫారెస్ట్ భూములను ఆక్రమించి అప్పజెప్పుతున్నారని ఆరోపించారు. ఆ భూముల కోసం ప్రజలు, ప్రజా సంఘాలు పోరాడుతుంటే వారిపై పోలీసులు లాఠీ చార్జీలు చేసి, అరెస్టులు చేస్తు జైల్లో వేస్తున్నారని, ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని, ప్రజల సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరించలేదని ఒక సంవత్సరం లోపలనే తేలిపోయిందని పేర్కొన్నారు.బహుళజాతి కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయడానికి బ్రాహ్మణీయ హిందూ పాసిస్టు బిజెపి కగార్ పేరుతో ప్రజలపై, ప్రజా సంఘాలపై, మావోయిస్టు పార్టీపై దాడులు కొనసాగుతున్నాయని, అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ కూడా మా పార్టీపై దాడులు కొనసాగిస్తున్నారని,కగార్ ఆపరేషన్ పేరుతో చేస్తున్న దాడులలో అనేక మంది మా పార్టీ నాయకత్వం, పిఎల్‌జిఎతో పాటు, సాదారణ ప్రజల వరకు బూటకపు ఎన్కౌంటర్‌లో అమరులు అవుతున్నారని, ఇందులో ఆదివాసీ ప్రజలే చాలా మంది ఉన్నారని ఆరోపించారు.ఈ కగార్ దాడి నుండి రక్షణ పొందడానికి మేము కర్రెగుట్టపై బాంబులు అమర్చామని, ఈ విషయం ప్రజలకు వివిధ రూపాల్లో తెలియజేశామని, అయినప్పటికి కొద్దిమంది ఆదివాసి, ఆదివాసేతర ప్రజలను పోలీసులు మాయమాటలు చెప్పి నమ్మిస్తూ డబ్బులు ఇస్తూ ఆశలు కల్పిస్తూ ఇన్‌ఫార్మర్ గా మార్చుకొని షికారు పేరుతో కర్రెగుట్టపైకి పంపిస్తున్నారని, మా రక్షణ కోసం అమర్చిన బాంబులో పడి చనిపోతున్నారని, కొంతమంది గాయపడుతున్నారని తెలిపారు. ప్రజలు పోలీసుల మాయమాటలు నమ్మి ఎవరు ఇన్ పార్మర్ గా మారవద్దని, కుటుంబాలను కష్టాలపాలు చేయకండని,పోలీసులు మాయమాటలు చెప్పి నమ్మిస్తారని, వారి వలలో పడి కర్రెగుట్టపైకి రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు మంగళవారం శాంత పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

### సిరిసిల్ల రెండవ బైపాస్ చంద్రంపేట ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదం

సిరిసిల్లా టౌన్ ప్రభాతవార్త

అధికారిక పర్యటన నిమిత్తం వెళ్తున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చూసి తన వాహనాన్ని ఆపారు. గాయపడిన యువకులను అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు.కారు బైక్ రెండు సిరిసిల్ల రెండవ బై పాస్ చంద్రంపేట ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదం జరిగాయి. ప్రమాద ఘటన స్థలంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయని,అవి నిరంతరం పని చేసేలా చూడాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.



## సత్ఫలితాలు ఇస్తున్న లోన్ వరాటు ఆపరేషన్

మొదటి పేజీ తరువాయి..

ఛోటు కుంజమ్ (రివార్డ్ రూ.50 వేలు)లు లొంగిపోయినట్లు వెల్లడించారు. జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన మావోయిస్టులు అంతకుముందు వారి ప్రాంతాలలో రోడ్లు తవ్వడం, పోస్టర్లు మరియు బ్యానర్లు వేయడం, దోపిడీలు మరియు గ్రామస్థులపై దౌర్జన్యాలు వంటి నక్సలైట్ కార్యకలాపాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సమావేశంలో సిఆర్‌పిఎఫ్‌లోని వివిధ బెటాలియన్ కమాండెంట్‌లు, అదనపు పోలీసు సూపరింటెండెంట్‌లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

### లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించి అన్ని విధాల సహాయం అందిస్తాం

లొంగిపోయిన మావోయిస్టులకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం యొక్క కొత్త పునరావాస విధానం ప్రకారం తక్షణ సహాయం మొత్తం రూ.50,000తో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, వ్యవసాయ భూమి, ఇతర అవసరమైన సౌకర్యాలు అందించబడతాయని డీఐజీ డీఐజీ దంతెవాడ రేంజ్ కమ్లోచన్ కశ్యప్ తెలిపారు. ఆర్‌ఎఫ్‌టీ (ఇంటెలిజెన్స్ బ్రాంచ్) దంతెవాడ,సీఆర్‌పీఎఫ్ యొక్క 111వ, 195వ, 230వ, 231వ బెటాలియన్లు ఈ మొత్తం ఆపరేషన్‌లో ముఖ్యమైన పాత్ర పోషించాయని, వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నానని, ఒంటరి వారటు ప్రచారంలో ఇప్పటి వరకు 224 మంది రివార్డు పొందిన మావోయిస్టులతో సహా మొత్తం 953 మంది మావోయిస్టులు లొంగిపోయి తిరిగి సమాజ స్రవంతిలోకి వచ్చారని తెలియజేశారు.

## జిల్లెల్లలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర..

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.ఏఐసీసీ,పిసిసి పిలుపు మేరకు తంగళ్ళపల్లి మండలం జిలెల్ల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు.ఈ మేరకు రాజ్యాంగ విలువలను కాపాడాలని,ప్రజాస్వామ్యం విలువలతో లౌకికవాదం వర్ధిల్లాలంటూ వాడ,వాడల నినాదాలతో పాదయాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ బిజెపి పార్టీ,బిఆర్ఎస్ పార్టీ రాజ్యాంగాన్ని మార్చాలంటూ చీకటి ఒప్పందంతో చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.గత పది సంవత్సరాల లో చేసిన దోపిడీని,అహంకారం తో కొనసాగించిన పాలనను ఎండగట్టారు.శాంతి,అహింసలను మూల సూత్రాలుగా మనకు బోధించిన మహాత్ముడు స్ఫూర్తిగా మనుషులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికి సమాన హక్కులు కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశలను అమలు చేయాలన్నారు.అనంతరం రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వైద్య శివప్రసాద్,జిల్లా కో ఆర్డినేటర్ చిలుక రమేష్,కృష్ణారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్,గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## ఈ నెల 10 నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి రావలసిన 5 నెలల పిఆర్సి బకాయిలను వెంటనే అందించి పి,ఎఫ్ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. పలు డిమాండ్లతో ఈనెల 10వ తేదీ న మున్సిపల్ కార్మికులందరూ పనులు బంద్ చేసి సమ్మె చేయడం జరుగుతుందని మంగళవారం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ గారు మాట్లాడుతూ సిరిసిల్లా మున్సిపాలిటీలో కార్మికుల సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్ లోనే ఉంటున్నాయని కార్మికుల చేత పనిచేయుచుకోవడం పైన అధికారులకు ఉన్న శ్రద్ధ వారి సమస్యల పరిష్కారం కోసం ఎందుకు చూపడం లేదన్నారు.కార్మికులకు రావలసిన 5 నెలల పిఆర్సి పెండింగ్ బకాయిలు అందించాలని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుల్తాన్ నర్సయ్య , కార్యదర్శి కాసారపు శంకర్ , బాబా కిషన్ , వేణు , మల్లేశం , శ్రీనివాస్ , బాలయ్య పాల్గొన్నారు.



## బంజారు గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

వీర్నపల్లి ప్రభాత వార్త

// రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు చేస్తున్న చీకటి ఒప్పందపు కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోని రాబోయే భవితరాలకు అందించవలసిన బాధ్యత ప్రజాలందరిపై ఉందాని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంగు తిరుపతి యాదవ్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సమావేశంలో అన్నారు కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు మండలంలోని లొద్ది తండా, మద్దిమల్ల,బంజేరు గ్రామాలలో మంగళవారం రోజు జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, హరిలాల్ నాయక్, లచ్చిరాం, రవీందర్, పర్లపల్లి దేవయ్య, ఇస్తరి, దేవయ్య, నక్క శ్రీనివాస్, రాకేష్ గౌడ్, పని శివరామకృష్ణ, ప్యాట్ల మల్లయ్య,వీర్నపల్లి మాజీ పాటి దినకర్, జాజ్జరి నాగరాజు, భూక్య సంతోష్ నాయక్,మదన్ లాల్ నాయక్,నందగిరి శ్రీనివాస్,జోగుల కాంతయ్య,ఏ ఎం సి డైరెక్టర్ భూక్య సంతోష్ నాయక్,లింగమూర్తి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

# కలకలం రేపిన కత్తిపోట్ల ఘటన

**-కుటుంబ కలహాలతో ముగ్గురికి కత్తిపోటు -రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతి నగరంలో కలకలం రేపిన కత్తిపోట్ల సంఘటన**

సిరిసిల్ల టౌన్ - ప్రభాతావార్త:









కుటుంబ కలహాలతో ముగ్గురికి కళికోట వెంకటేష్ అతని భార్య ఏంజెల్, కొడుకు శివనేత్ర (3) లపై కత్తులతో పృథ్వీ మంగళవారం సాయంత్రం దాడి చేశారు. వెంకటేష్ అన్న కొడుకు పృథ్వీ మరో వ్యక్తి సాయి గుర్తు తెలియని మరో ఇద్దరి వ్యక్తుల సహాయంతో కత్తులతో పృథ్వీ దాడి చేశారని వెంకటేష్ తెలిపారు .మూడు సంవత్సరాల బాబు శివనేత్ర కడుపులో పొడవగా ప్రేగులు బయటకి రావడంతో హుటాహుటిన వెంకటేష్ ద్విచక్ర వాహనంపై ఆసుపత్రికి తరలించారు. శివ త్రినేత పరిస్థితి విషమం, ఏంజెల్ కు తీవ్ర గాయాలు, వెంకటేష్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. గతంలో పృథ్వీ పై పోలీసు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని బాధితులు తెలిపారు . పోలీసులు పట్టించుకుంటే ఇలాంటి ఘటన జరిగేది కాదన్నారు.తీవ్రంగా గాయపడ్డ బాలుడు శివ త్రినేత్ర మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.

## దేవుడికి పెట్టిన దీపంతో దగ్ధమైన పూరి గుడిసె

**మంటల్లో కాలి బూడిదై పోయిన ఇంటి సామాగ్రి నగదు**

మానకొండూర్, ప్రభాతవార్త :



ఇంట్లో దేవుడికి పెట్టిన దీపంతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని పూరి గుడిసె పూర్తిగా దగ్ధమై ఇంట్లో ఉన్నటువంటి సామాగ్రి, సుమారు లక్షకు పైగా నగదు మంటలో కాలి బూడిద అయిన సంఘటన మానకొండూరు మండలం చెంజర్ల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంజర్ల గ్రామానికి చెందిన గొల్లన అశోక్ పూరి గుడిసెలో భార్య పిల్లలతో ఉంటున్నాడు. ఉదయాన్నే అశోక్ భార్య దేవుళ్లకు పూజలు చేపట్టి దీపాన్ని దేవుని దగ్గర పెట్టి కూలి పని కోసం భార్యాభర్తలిద్దరూ ఇంట్లో నుండి వెళ్లిపోయారు. ప్రమాదవశత్తు ఇంట్లో దీపంతో మంటలు అంటుకొని ఇంట్లో ఉన్నటువంటి బీరువా, దుస్తులు, ఇంటి సామాగ్రి, 50 కిలోల బియ్యం, అప్పుగా తెచ్చుకున్న లక్షకు పైగా నగదు రెండు మంచాలు పూర్తిగా మంటలు ఖాళీ బూడిదైనాయి. ఇంట్లో నుండి మంటలు రావడంతో స్థానికులు కేకలు వేసి మంటలను ఆర్పే ఎందుకు ప్రయత్నించినప్పటికీ పూర్తిగా నష్టం చేకూరింది. ప్రమాదం జరిగినప్పుడు కుటుంబ సభ్యులు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారి కవ్వంపల్లి రాములు , సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గొల్లన అశోక్ ను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓదెల గ్రామ శివారు పరిసర ప్రాంతం లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పోత్కపల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి 4 వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4050/ రూపాయలు, 04 మొబైల్ ఫోన్లు మరియు పేక పత్తలు స్వాధీనం చేసుకున్నారు వారిపై పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినారుఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్టు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ సెల్ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షి ంచడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. . ఈ రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్ హరీష్ లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శివారులో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఈవో బోడక సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే సతీమణి పావని,దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,పెద్దాపూర్ ఎంపిటిసి గొట్టిముక్కల రజిని రవీందర్ రెడ్డి, సురేష్ రెడ్డి,జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింగ్ యాదవ్,దండే వెంకటేశ్వర్లు,తోగరు శ్రీనివాస్,ఈర్ల స్వామి,ఎంపీడీవో పద్మజ,ఎంపీ ఓ అనిల్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు పలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న షెటర్స్ వారసంత వేలం పాట

ప్రభాత వార్త ఎలిగేడు:



ఎలిగేడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దుకాణ సముదాయాల వారసంత వేలం నిర్వహించినట్లు తహసిల్దార్ స్పెషల్ ఆఫీసర్ బషీరుద్దీన్ తెలిపారు ప్రభుత్వం నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ ధర బేలం పాడడంతో గతంలో ఉన్న వారికే షట్టర్లు కేటాయించినట్లు తెలిపారు వారసంత వేలం పాటను కోడూరి సాయి 78,865 అధిక ధరను వేలంపాడడంతో గ్రామపంచాయతీ తై బజార్ సాయి దక్కించుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ బేరి కిరణ్ పంచాయతీ కార్యదర్శి అంజలి గ్రామ పెద్దలు టెండర్దారులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదం లో మహిళ మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త :



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన నడిగొట్టు సంధ్యారాణి అను మహిళ మంగళవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదం లో మరణించినట్లు బంధువులు తెలిపారు. మృతురాలి బంధువు ఇంట్లో జరిగిన పుట్టిన రోజు వేడుకలకు వెళ్లి మంచిర్యాల నుండి తిరిగి కారులో వస్తుండగా పెద్దపల్లి ప్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. మృతురాలి భర్త ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఇందుర్తి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గుడుంబా పట్టివేత

కొనరావుపేట, ప్రభాతవార్త:



అక్రమంగా తరలిస్తున్న గుడుంబాను ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టుకున్నారు. ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ పరిధి కొనరావుపేట మండలంలోని వట్టిమల్ల-మరిమడ్ల రహదారిపై తనిఖీలు నిర్వహిస్తుండగా, పక్కా సమాచారంతో ద్విచక్ర వాహన తనిఖీ చేయగా, 10 లీటర్ల నాటు సారా లభ్యమైనట్లు తెలిపారు. నాటు సారాను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, అక్రమంగా గుడుంబా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమంగా గుడుంబా తయారు చేసిన, రవాణా చేసిన, విక్రయించిన పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె ధ్వంసం చేసిన దుండగులు

కొనరావుపేట, ప్రభాతవార్త:

కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు కాంగ్రెష్ పార్టీ జెండా గద్దెను ధ్వంసం చేసి, అక్కడున్న ఇనుప బొంగును తీసుకొని వెళ్లారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ గ్రామాన్ని పర్యటించిన వెళ్లిన రోజు రాత్రే ఈ ఘటన జరగడంతో గ్రామంలో పలు అనుమానాలకు దారీ తీస్తుంది. సమాచారం అందుకున్న ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సిసి టివి ఫుటేజ్ పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మామిడాలపల్లిలో చోరీ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన అరవకొండ సర మ్మ మంగళవారం తెల్లవారుజామున నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు మెడలో నుండి సుమారు రెండున్నర తులాల బంగారం గొలుసు అపహరించుకొని పోయినట్లు పోలీస్ స్టేషన్ లో బాధితురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## నకిలీ వైద్య సర్టిఫికెట్లు సృష్టించిన వ్యక్తి రిమాండ్

- కంప్యూటర్ మరియు ప్రింటర్ స్వాదీనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



నకిలీ వైద్య సర్టిఫికెట్ లు తయారు చేసిన వ్యక్తిని కరీంనగర్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ మంగళవారం పేర్కొన్నారు. మండలంలోని గాలిపెల్లిలో పశువైద్య శాలలో పని చేస్తున్న నందు ఆఫీస్ అటెండర్ గా పనిచేస్తున్న కత్తి దేవమ్మ మెడికల్ ఇన్వాల్యుడేషన్ కోసం జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు పెట్టుకుంది. అట్టి దరఖాస్తును జిల్లా కలెక్టర్ పరిశీలన చేయించగా, నకిలీ మెడికల్ రిపోర్టులు అని తేలింది. ఫిర్యాదు మేరకు ఎస్సై కె శ్రీకాంత్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పెట్టారు. కరీంనగర్ కు చెందిన చెందిన ఇద్దరు వ్యక్తులను విచారించగా మొహమ్మద్ సలీం, మొహమ్మద్ యూసుఫ్ ప్రమేయం ఉందని తెలియగా ఈ రోజు కరీంనగర్ లో యూసుఫ్ ను పట్టుకొని విచారించగా నేరం అంగీకరించినట్లు తెలిపారు. యూసుఫ్ ను అరెస్ట్ చేసి అతని వద్ద ఒక కంప్యూటర్ మరియు ఒక ప్రింటర్ ను స్వాదీనం చేసుకున్నామన్నారు. కేసులో ఇంకా తదుపరి విచారణ కొనసాగుతుందని ఎస్సై తెలిపారు.

# వేసవి దృష్ట్యా నీటి సమస్యపై సమీక్ష సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త

వేసవికాలం దృష్ట్యా పట్టణంలో నీటి ఎద్దడి నివారణకై పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గం లోని రెండు మున్సిపాలిటీలలోని 59 వార్డులకు ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలన్నారు. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రజలకు నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు...వార్డులలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించారు... నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న



ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు...వాటర్ పైప్లైన్ గ్యాప్స్ ,లీకేజీస్ గుర్తించి వాటిని మరమ్మత్తులను చేయాలని, మిషన్ భగీరథ వాటర్ ప్రెషర్ తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటికి నీరు ఎక్కువగా అందించేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అల్లే మారుతి ప్రసాద్,మున్సిపల్ డి.ఈలు, ఏ.ఈలు, మిషన్ భగీరథ అధికారులు, వార్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు...

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

భీమారం, ప్రభాతవార్త



ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి గారి ఆద్వర్యంలో మంగళవారం భీమారం మండలంలోని ఒడ్యాడ్, రాగోజి పేట, కమ్మరిపేట, రంగాపూర్ గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకు వరంగా మారిందని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని ప్రజలకు అలాగే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేడ్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం కృషి చెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు , మండల మార్కెట్ కమిటీ చెర్మెన్, వైస్ చెర్మెన్, సబ్యులు, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, అన్నీ విబాగల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీటిని విడుదల చేయాలంటూ రైతుల ఆందోళన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని కల్లూరు గ్రామంలో గల పాలకుంట చెరువు నింపే విషయం లో గుత్తేదారు, రైతుల మధ్య జరిగిన రగడ ఆందోళనకు దారి తీసింది. వివరాల ప్రకారం పాలకుంట చెరువుకు వచ్చే కాలువ మరమ్మత్తులు చేసి చెరువు నింపే బాధ్యతను దక్కించుకున్న వ్యక్తి తూము వద్దే నీటిని ఆపేయడంతో గొడవ మొదలైంది. తూము వదిలితే మా చేపలు చనిపోతాయని గుత్తేదారు, చెరువు నింపకపోతే పంటలు ఎండిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువును వేలంలో పాడుకుని కాలువ మరమ్మత్తులు చేసి చెరువు నింపే బాధ్యత తీసుకున్న వ్యక్తిని ఇరు వర్గాలు నిలదిశారు. చేపల కోసం ఆ వ్యక్తితో ఒప్పందం చేసుకున్న గుత్తేదారులు చేపలకు నీళ్లు ఉంచాల్సిందేనని పట్టుబడుతుండగా, రైతులు తూమును తెరిచి వెంటనే చెరువు నింపాలని డిమాండ్ చేస్తున్నారు. సరైన సమయంలో



కాలువ నీటిని చెరువులోకి తరలించకపోవడం వల్లే నీరంతా వృధాగా వాగులోకి వెళ్లిపోయిందని, సరైన సమయంలో కాలువ మరమ్మత్తులు పూర్తి చేసిన కాలువ ద్వారా చెరువును నింపి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఈ విషయంలో తగిన పరిష్కారం చూపి ఇరువర్గాలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర

కోరుట్ల, ప్రభాతవార్త

విశ్వహిందూ పరిషత్ యువత విభాగమైన భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వీర హనుమాన్ విజయ యాత్ర ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆలయం నుంచి ర్యాలీ ప్రారంభమై కార్గిల్ చౌరస్తా కొత్త బస్టాండ్ మీదుగా శ్రీ వేంకటేశ్వర ఆలయం వరకు ర్యాలీ చేపట్టారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల యువతను జాగృతి చేయడానికి హిందూ ధర్మం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను ఎదుర్కొనేలా సంఘటితం చేసేలా ప్రేరణ కలిగించడానికి యువతలో ధర్మనిష్ఠ పెంచేలా ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర చేపట్టినట్లు భజరంగ్ దళ్ సభ్యులు తెలిపారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు యువత హనుమాన్ భక్తులు ర్యాలీలో పాల్గొని జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేపట్టారు. ఈ ర్యాలీలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ తో పాటు స్థానిక హిందూ యువత, హనుమాన్ దీక్ష స్వాములు పలు పార్టీల ప్రముఖులతో పాటు కోరుట్ల కథలాపూర్ మండలాల పరిసర గ్రామాల యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో శ్రీ రాముడు, శ్రీ ఆంజనేయస్వామి, అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేయగా విగ్రహాల ముందు శ్రీ ఆంజనేయ స్వామి వేషధారణ, కోతుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విహెచ్ పి, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ సభ్యులతో పాటు పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## వాల్ రైటింగ్ రాసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గారు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు..ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని స్వయంగా ఎమ్మెల్యే సంజయ్ గారు గోడపై వాల్ రైటింగ్ రాశారు..పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను పురస్కరించుకొని ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను పార్టీ అభిమానులు,నాయకులు విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

సిడిపిఓ మణెమ్మ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మెట్ పల్లి సమగ్ర శిశు సంక్షేమ శాఖ అధికారిని మణెమ్మ అన్నారు. మంగళవారం రోజున పోషణ మాసోత్సవాల్లో భాగంగా మెట్ పల్లి, కోరుట్ల పట్టణాల్లో నీ అంగన్వాడి కేంద్రాల్లో పోశన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలామృతం, కిచెన్ గార్డెన్, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నపిల్లల పెరుగుదల, వెయ్యి రోజుల ప్రాముఖ్యత తదితర అంశాలపై గర్భిణులకు అవగాహన కల్పించారు. గర్భిణులకు మొదటి వంద రోజుల సంరక్షణ తల్లి బిడ్డలకు జీవిత కాలపు రక్షణ అన్నారు. గర్భిణీ స్త్రీలు ఐరన్ మాత్రలు వాడాలని అదేవిధంగా అదనపు పోషణ రోజుకు 8 నుండి 10 గంటల విశ్రాంతి అవసరమని తెలిపారు. శిశువు జన్మించిన వెంటనే తల్లి పాలను పట్టించాలని ఈ ముర్రె పాల వల్ల బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని అన్నారు. దీని ద్వారా శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి, షమీం సుల్తానా, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలి

చిట్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త

గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఎంపీడీవో విజయ లక్ష్మి సూచిం చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఐ సి డి ఎస్ ముసు గోడు సి డి పి ఓ లావణ్య ఆధ్వర్యంలో పోషణ పక్ష , పోషణ అభియాన్ కన్వెన్షన్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ నెల 8 నుండి 22 వరకు మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో పోశన పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, ఏపీఎం పద్మ, సూపర్డెంట్ మనోహర్, వెంకటమ్మ, సునీత తదితరులు ఉన్నారు.

# టాటా కమ్యూనిటీ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు అవగాహన సదస్సు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల విద్యార్థుల కు వృత్తి నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు టాటా కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ట్రస్ట్ వారి టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా బిఫ్సి ఐ పై ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ మంగళ వారం నిర్వహించారు. డిగ్రీ అర్హతతో బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ (బి.ఎఫ్.ఎస్.ఐ). కోర్సు లో చేరుటకు నిర్వహించబడిన అవగాహన కార్యక్రమంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు. టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తూ ఉచిత శిక్షణా కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్‌లు, కెరీర్ ప్లేస్ మెంట్ కు అవసరమైన సూచనలతో సరియైన మార్గదర్శకత్వం అందించబడతాయని టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రతినిధి కట్కం రాజ శేఖర్ తెలిపారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూజీవితం సుఖంగా సాగాలంటే కష్టపడే తత్వం అలవరచుకొని నియమబద్ధ ప్రణాళికతో ముందుకు సాగాలని కోరారు. ఉచితంగా లభిస్తున్న అవకాశాన్ని ఆసాంతం సద్వినియోగ పరుచుకొని ఉన్నత శిఖరాలను చేరాలని కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్మెంట్ అధికారి జి.నీరజ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జి జి.నీరజ, అధ్యాపకులు రహీం, వరప్రసాద్, రామచంద్రం, వాసవి, శ్రీలత, సంగీత, సుజాత, మల్లికార్జున్, జమున, మెంటార్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి పుట్టినరోజును పిల్లల మధ్య జరిపిన ప్రధానోపాధ్యాయురాలు

**విద్యార్థిని, విద్యార్థులకు**
**స్వీట్స్, బహుమతులు అందజేత**

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పుర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలోని యుపిఎస్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న రజిత వాళ్ళ కుమారుడు సాయి రంగనాథ్ 23వ పుట్టినరోజు ను పాఠశాలలో పిల్లల మధ్య కేక్ కటింగ్ చేపించి ఘనంగా జరుపుకున్నరు. రజిత టీచర్ వాళ్ళ కుమారుడు తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు మారుముల పల్లె గ్రామాల్లో చదువుకున్న పిల్లలకు ఏదైనా సహాయం చేయాలని ఉద్దేశంతో రంగనాథ్ సాయి రంగనాథ్ తన పుట్టినరోజు సందర్భంగా వాళ్ళ అమ్మగారు పనిచేస్తున్న తాళ్ళధర్మారం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎన్వరన్మెంటల్ స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేసి మిఠాయిలు పంపిని చేసి ఆనందోత్సవాల మధ్య తన పుట్టినరోజును వేడుకలు జరుపుకున్నాట్టు తెలిపారు. ఈ సందర్భంగా సాయి రంగనాథ్ మాట్లాడుతూ పుట్టినరోజు తనకు చాలా ప్రత్యేకమైనదని మా అమ్మగారు పనిచేస్తున్న పాఠశాలలో పేద విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ సాయం చేయడానికి ముందు ఉంటామని మారుమూల పల్లెలో ఉంటూ కష్టపడి చదువుకునే విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించాలని ఈ విధంగా పుట్టినరోజు జరుపుకున్నట్టు పుట్టినరోజు వేడుకలలో పసిపిల్లలలో ఆనందం, చిన్నపిల్లల్లో చిరునవ్వులు ల మధ్య న జరుపుకున్న పుట్టినరోజు వేడుకలు తన జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకాలుగా నిలిచి పోతాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తన కుమారుడు పుట్టినరోజు వేడుకలను తను పనిచేస్తున్న పాఠశాలలో నిర్వహించడం, విద్యార్థులకు బహుమతులు అందించడం చాలా అభినందనీయమని గ్రామస్తులు తన తోటి ఉపాధ్యాయురాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయురాలు అంజలి, శివాంజలి, పద్మ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం కార్యక్రమాలను ప్రారంభించిన జిల్లా సంక్షేమ అధికారి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని తాటిపల్లి సెక్టార్ లోని మోరపల్లి గ్రామంలో మంగళవారం రోజున జిల్లా సంక్షేమ అధికారి డా.భోనగిరి నరేష్ పోషణ పక్షం కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది అనంతరం జిల్లా సంక్షేమ అధికారి డా.భోనగిరి నరేష్ మాట్లాడుతూ తేది 08.04.2025 నుండి తేది 22.04.2025 వరకు 15రోజుల పాటు అన్ని అంగన్వాడీ సెంటర్ లలో పోషణ పక్షం కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి అని తెలపడం జరిగింది ఇందులో భాగంగా మంగళవారం రోజున గర్భిణీలకు 2సం.లలోపు చిన్నారులకు ఎత్తులు బరువులు తీసి గ్రోత్ నమోదు చేశారు మొదటి 1000రోజుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది మొదటి 1000రోజులు అనగా గర్భం ధరించిన నుండి పాప/బాబుకి 2సం లు నిండే వరకు అనగా గర్భిణీ 9నెలలు 270రోజులు 2సం ల వరకు పాప/బాబు 365+365రోజులు ఇలా మొత్తం 1000రోజులలో బరువు ఎత్తు వేగంగా పెరుగుతారు అని 80శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని రోగ నిరోధకశక్తి కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది అని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది పాప/బాబు పుట్టిన వెంటనే ఖచ్చితంగా గంటలోపు పాలు పట్టించాలని 6నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అవగాహన కల్పించారు అనంతరం ధరూర్ గ్రామంలో జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత పోషణ పక్షం కార్యక్రమాన్ని ప్రారంభించి తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో



జగిత్యాల ప్రాజెక్టు సిడిపిఓ మమత గ్రామ స్పెషల్ ఆఫీసర్ నరేష్ సింగిల్ విండో ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి పోషణ అభియాన్ జిల్లా కోర్డినేటర్ మధుకుమార్ సెక్టార్ సూపర్వైజర్ లావణ్య ఎంఎల్ హెచ్ పి అనుష ఎఎన్ఎం శిరీష అంగన్వాడీ టీచర్లు పద్మరాణి జమున శైలజ అంగన్వాడీ ఆయాలు ఆశ లు హేమలత సత్యవాణి సి ఎ కరుణ గర్భిణిలు బాలింతలు 2సం.ల లోపు పిల్లలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**-కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం**
**-మాజీ జెడ్పిటిసి జితేందర్ యాదవ్**

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం లోని తుంగూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ పండు ద్వారా రిలీజ్ అయిన చెక్కులను మంగళవారం రోజు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాలతో బాధితులకు అందజేశారు. తుంగూరు గ్రామానికి చెందిన పూదురి శంకర్ కు 38వేలు, పూదూరి పద్మ 32వేలు ,గట్ల సుశీల కు 21వేలు , బందారి ప్రభకర్ కు 24వేలు, గుంజి రివివర్మ కు 16 వేలు మరియు అవునూరి రజిత కు58 వేల రూపాయలు మొత్తం 1లక్ష 89 వెల రూపాయల చెక్కులను మాజి మంత్రి జీవన్ రెడ్డి అదేశాల మేరకు మాజీ ఎం.పీ.పీ గుడిసే శ్రీమతి జితేందర్ యాదవ్ చేతుల మీదుగా పంపినీ చేశారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి సహయ సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయించడం జరిగింది అని తెలిపారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా గ్రామంలో చాలా మంది నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని కష్టాల్లో ఉన్న పేదలకు ఆరోగ్య సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్లు మంజూరు చేయటానికి జీవన్ రెడ్డి కృషి చేస్తు ఎల్లప్పుడూ ముందు ఉంటున్నారని తెలిపారు. సీఎం సహాయ నిధి చెక్కులు పొందిన వారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి మరియు మంజూరు కు కృషి చేసిన గుడిసె జితేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తుంగూర్ మాజి ఉపసర్పంచ్ పూదూరి రమేష్ మరియు లబ్ది దారులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## నిరంతర పర్యవేక్షణ తోనే తల్లి, బిడ్డల ఆరోగ్యం

**ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత రాణి**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



నిరంతర పర్యవేక్షణ ఆరోగ్య సలహాలు పొందడం ద్వారా గర్భిణీలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐ సి డి ఎస్ జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవిత రాణి అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని జంబిగద్దె అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీల బరువు, ఎత్తు, జబ్బ కొలత తీసుకొని వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి తగిన సలహాలు అందజేశారు. గర్భిణీ అయినప్పటి నుండి బిడ్డకు 2 సంవత్సరాలు వచ్చే వరకు గల మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత, తీసుకోవలసిన జాగ్రత్తలు సూపర్వైజర్ కవిత రాణి తల్లులకు వివరించారు. 2 సంవత్సరాల లోపు పిల్లల గ్రోత్ మానిటరింగ్ ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని తల్లులకు వివరించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమం ఈనెల 8 నుండి 22 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని సూపర్వైజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నీలవేణి, దయావతి, యతీశ్వరి, రజిని, శివ ప్రియ, కళావతి, రామలక్ష్మి ౖ, మమత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో అన్నదానం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీ ౖపూర్ గ్రామంలో హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామానికి చెందిన సుమారు 100 మంది భక్తులు హనుమాన్ దీక్షలను స్వీకరించారు దీక్షల ముగింపు సందర్భంగా చివరి మంగళవారం హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు మానవసేవయే మాధవ సేవగా భావించి భగవంతుని ప్రసాదంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దీక్షపరులు తెలిపారు

## దుర్గామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం వడ్డెర కాలని గ్రామంలో శ్రీ దుర్గా మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదులపై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

**-బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



న్యాయవాదులపై దాడికి పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని, కఠినంగా శిక్షి ంచాలని మెటుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని నాంపల్లి క్రిమినల్ కోర్టుకి చెందిన న్యాయవాది ముక్తాబ అలీపై జరిగిన దాడికి నిరసనగా మెట్ పల్లి కోర్టులో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు.ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ..వృత్తి రీత్య తమ పని తాము చేసుకునే న్యాయవాదులపై అకారణ దాడులు శోచనీయం అని,దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యల్లో భాగంగా ప్రస్తుత చట్టాల్ని మార్చాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, కోశాధికారి పడిగెల శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి శంకర్, సాంస్కృతిక కార్యదర్శి మెడి చెల్మల సుమలత, మహిళా ప్రతినిధి ఆకుల మానస, ఈసి మెంబర్లు,నర్సా గౌడ్,శేఖర్, వెంకటేష్,గోపి, సీనియర్ న్యాయవాదులు నినివడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి, గడ్డం శంకర్ రెడ్డి, ఏలేటి రామ్ రెడ్డి, బోడ లక్ష్మణ్, దయాకర్ వర్మ, దయ్య రాజారం, పుప్పాల రాంభూపాల్, పుప్పాల భానుమూర్తి, బీవి రమణ, బద్దం లక్ష్మా రెడ్డి,నేరేళ్ల శ్రీధర్,వేముల సునీల్ కుమార్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, రాంపల్లి జగన్, బర్ల సంతోష్,ఆకుల ప్రవీణ్, మగ్గిడి హరిభూషన్, వెల్మల స్వప్న రావు,చిరంజీవి, కొల అశోక్, అనిరుద్, వంగ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తాకకుండా రైతులు, కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

వ్యవసాయ మార్కెట్ కమిటి, మెట్ పల్లి మార్కెట్ యార్డు ఆవరణలో ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ మంగళవారం రైతులకు మరియు హమాలీ, చాటా కార్మికులకు ఎండా కాలం దృష్ట్యా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు మంగళవారం పంచడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికులకు ఎండలో నిరసించి పోకుండా ప్రతి ఒక్కరికి ఓ ఆర్ ఎస్ పాకెట్లు అంది ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్క కార్మికులు ఎండాకాలం దృశ్య ఓ.ఆర్.ఎస్ పాకెట్, తో పాటు నీటిని ఎక్కువగా తీసుకుంటూ వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పనులలో నిమగ్నమై ఉండాలని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమములో కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి పర్యవేక్షకులు హరికృష్ణ, మరియు హమాలీ అధ్యక్షులు రాజయ్య, చాటా అధ్యక్షులు ఆయిలవ్వ మరియు రైతులు, సిబ్బంది



పాల్గొన్నారు.

## కమిషనర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయిలో ఆస్తి పన్ను వసూలులో రాష్ట్రంలో పదిలో ఒకటి మెట్పల్లి మున్సిపాలిటీ కి ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డు మరియు ప్రశంసా పత్రం పొందిన మున్సిపల్ కమీషనర్ మోహన్ కు, ఆర్ ఐ అక్షయ్ కి ఘనంగా సన్మానించిన మెటుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు 7వ వార్డు ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్, 10వ వార్డు ఇంచార్జ్ జాజాల రాజగోపాల్, 6వ వార్డు ఇంచార్జ్ బుర్ర మహేంధర్ లు వారిని ఘన సన్మానం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్న కమిషనర్ మోహన్ కు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో రమేష్, గౌస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని శిక్షించాలి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా,మండలంలోని మోరపెల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు పాక్షి కంగా ధ్వంసం చేసిన వారిని పట్టుకుని శిక్షి ంచాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మెటుపల్లి మండల అధ్యక్షుడు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల అంబేద్కర్ విగ్రహానికి అవమాన సంఘటనలు చాలా జరుగుతున్నాయని, రాజ్యాంగ నిర్మాత,భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు అనుభవించి రాజ్యాంగాన్ని రచించాచారన్నారు.అటువంటి మహనీయున్ని ఆదర్శంగా తీసుకోవాలి కానీ వారిపై ఇలా ద్వేషం ఎందుకు వెళ్ళగక్కుతున్నారో అని విచారం వ్యక్తం చేశారు.ఇకనైనా నిందితులను వెంటనే గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షి ంచి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మెట్ పల్లి మండలాధ్యక్షులు గోరుమంతుల ప్రవీణ్ కుమార్

## బిజెపి నుండి జువ్వాడి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం బిజెపి మాజీ మండల జనరల్ సెక్రెటరీ యరగొర్ల బాల చిన్నయ్య బిజెపి పార్టీకి రాజీనామా చేసి,కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు సమక్షంలో పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా యరగొర్ల బాల చిన్నయ్య తో పాటు పలువురిని జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ లోకి చేరిన వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై, అలాగే పేదలకు లబ్ధి చేకూర్చే పథకాలు,ఇటీవల రేషన్ సన్న బియ్యం ఇవ్వడం చాలామంది ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు,మెట్పల్లి మండల అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ , శంకర్ , కొమ్ముల రాజేశ్వర్రెడ్డి ,వెల్మల శ్రీనివాసరావు,శేఖర్ గౌడ్,నల్ల రామరాజు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ కార్యదర్శులకు సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

మెట్టుపల్లి బార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాసు, సంయుక్త కార్యదర్శి గజెల్లి రాందాస్ లను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించడం జరిగింది. వీరు ఎన్నిక అభినందినీయమని న్యాయవాది వృత్తిలో అత్యున్నత స్థాయిలో ఎదగాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు ఎడ్ల పురం అంజయ్య. బైకని కొమురయ్య. మారిపెల్లి కార్తీక్ సీనియర్ క్రీడాకారులు తోకల నరేష్ ముషీర్ తదితరులు పాల్గొన్నారు



# మెట్‌పల్లి వార్త

## పోషకాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు

**ఐసీడీఎస్ సీడీపీవో మణెమ్మ**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



గర్భిణీ స్త్రీలు,పిల్లలకు కూరగాయలు, ఆకుకూరలలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని,పోషకాహారం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని ఐసీడీఎస్ సీడీపీవో మణెమ్మ అన్నారు.మెటుపల్లి మున్సిపల్ పరిధిలోని ఆరపేట లో అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు,పిల్లలకు బరువులు,ఎత్తులు,కొలవడం జరిగింది.సీడీపీవో మణెమ్మ ఆధ్వర్యంలో తల్లులకు పౌష్టికాహారం పై అవగాహన,బాలామృతం ప్రాముఖ్యతను వివరించారు.కిచెన్ గార్డెన్స్ ప్రాముఖ్యత,చిన్న పిల్లల పెరుగుదల,పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.అలాగే తక్కువ ధరలతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆకుకూరలు, కూరగాయలు, స్థానికంగా దొరికే పండ్లు తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ షమ్మీ సుల్తానా,ఏఎన్ఎమ్ రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్లు సరోజ, భూలక్ష్మి ్మ,ఆశా కార్యకర్త నిర్మల,గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పశు వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ


ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం గోధుర్,ఇబ్రహీంపట్నం,పశు వైద్యాశాలలను మంగళవారం జిల్లా పశువైద్యాధికారి డా వేణు గోపాల్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భారత పశు గాణన గురించి పశువైద్య సిబ్బంది కి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో మండల పశు వైద్యాధికారి డా, శైలజ, పశు వైద్య సిబ్బంది జమున, రవితేజ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేకు టిజి జెన్‌కో ఉద్యోగుల సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను టిజి జెన్‌కో ఉద్యోగులు గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందజేసి, శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. రామగుండంలో 800 మెగావాట్ల కొత్త విద్యుత్ కేంద్రాన్ని స్థాపించేందుకు తీసుకున్న చొరవకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టు రామగుండం ప్రాంత అభివృద్ధికి, రాష్ట్రానికి అవసరమైన విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఎంతో మేలు చేస్తుందని ఉద్యోగులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిజి జెన్‌కో సీనియర్ ఇంజనీర్లు, సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

ముస్తాబాద్, ఏప్రిల్ 08 (ప్రభాతవార్త)

సంగి (రబీ) పంట కొనుగోలు లో భాగంగా మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ముస్తాబాద్ మండలంలోని గూడెం, నామాపూర్, పోత్గల్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల్లో అధికంగా మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో సిరిసిల్ల జిల్లా పరిధిలో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికి గాను మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాలకు చర్యలు తీసుకుంటున్నామని, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 42, మెప్మా ద్వారా 6, డిసిఎంఎస్ ద్వారా 1 మొత్తం 240 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక



సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండేలా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు , వెయింగ్ యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి, డీఆర్డీఓ శేషాద్రి, పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల మేనేజర్ రజిత, తహశీల్దార్ సురేష్, ఎంపీడీఓ బీరయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## కళ్యాణ లక్ష్మి , షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ.

ముస్తాబాద్ ఏప్రిల్ 08 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎమ్మార్వో సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 141 కి గాను ఒక కోటి 41 లక్షఅనగా 1,41,16356/ చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ తలారి రాణి నరసయ్య, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు మండల జిల్లా నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 27న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు. లక్షలాదిగా తరలి వెళదాం

ముస్తాబాద్ ఏప్రిల్ 08 (ప్రభాతవా ముస్తాబాద్

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముస్తాబాద్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కోఆప్షన్ సర్వర్ పాషా , ముస్తాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి , ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య , ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి , కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు



మెంగని మనోహర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ అన్వర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోడె శ్రీనివాస్, జహంగీర్, వెంకటేష్ వంగూరి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## పోషణలోప రహిత జిల్లా గా తీర్చిదిద్దాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

.సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్,8: ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాను పోషణలోప రహిత జిల్లా గా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ పిల్లల పోషణ పై తీసుకోవలసిన చర్యల పై సిడిపిఓ, సూపర్వైజరులు ఇతర అధికారులతో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది రోజువారి పనులను పరిశీలించాలని పేర్కొన్నారు. మీ కేంద్రాలకు వచ్చే వారికి ప్రభుత్వం నుండి వచ్చే వాటిని సక్రమంగా అందించినప్పుడే పిల్లలలో మానసిక ఎదుగుదల, మొదటి 5 సవంత్సరాలలో మానసిక, శారిరక ఎదుగుల ఉంటుందని, ఆరోగ్య సమస్యలను వచ్చేవాటి పై చర్యలుతీసుకోవాలని, పిల్లలకు అందించే బాలామృతం, కోడిగుడ్లు అందించడంలో నిర్లక్ష్యం వ్యవహరించరాదని, పిల్లల అనారోగ్యానికి గురికాకుండా చుడాలని, ఫ్యాన్లు, లైట్స్ ఏర్పాటు చేయాలని, కేంద్రాల ద్వారా ఇచ్చే సరుకులు వారు ఏ విధంగా వాడుతున్నారన్న విషయాలపై దృష్టి సారించాలని అన్నారు. మాల్ న్యూట్రిషన్ ఇతర లైన్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, తెలియచేసారు. అంగన్వాడి ఆయా నుండి అధికారి వరకు ప్రతి పనిని బాధ్యతగా వ్యవహరించి కలిసికట్టుగా పనిచేసినప్పుడే శాఖాపరంగా అభివృద్ధిని సాధించగలుగుతామని, సిబ్బంది సక్రమంగా పని చేయని లేని యెడల వారిపై తగు కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలు బాగా పనిచేసి డిపార్ట్ మెంట్ ప్రగతిని సాధించకలుగుతామని, పోషణ లోపం 0!! గా ఉన్నప్పుడే ప్రగతిలో వనం ఉన్నట్లుగా గుర్తించడం జరుగుతుందని, పర్యవేక్షణ సరిగా లేకపోడం , పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం లాంటివి లేకుండా చూడాలని, మీ కేంద్రం పరిదిలో పోషణ లోపం 0!! గా ఉండేలా చూసులకోవాలని పేర్కొన్నారు. 50 నూతన అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణ పనులు తొరగా పూర్తి చేసి వాటిని వాడుకలోకి తీసుకొని రావాలని ఈ ఈ పి ఆర్ నీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం, ఈ.ఈ. పి.ఆర్. సుదర్శన్ రెడ్డి , సీడీపీవోలు, అంగన్వాడి సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



## సి ఎం రిలిఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

ఏప్రిల్ 08 (ప్రభాత వార్త :

సి ఎం రిలిఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చెక్కులు అందజేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మ న్ గుండాడి రామ్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిరిధర్ రెడ్డి, నాయకులు బండారి బాల్రెడ్డి, గుర్రపు రాములు. పందిర్ల శ్రీనివాస్ గౌడ్,



మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్. పుల్లయ్య గారి తిరుపతి గౌడ్. మిరియాల్ కార్ చందు, అంతేర్పుల గోపాల్, మహిళా మండల ప్రధాన కార్యదర్శి బుర్క జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య.


.తంగళ్లపల్లి (ప్రభాత వార్త.



.తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన చేన్నవేణి ఎల్లవ్వ, బస్వాపూర్ గ్రామానికి చెందిన పండుగ తిరుపతి అనే ఇరువురు అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబాలను మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. అంతయ్య వెంట బిఆర్ఎస్ నాయకులు కర్నే బాలయ్య, కడారి నవీన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## హనుమాన్ స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం

.తంగళ్ళపల్లి, (ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ హనుమాన్ భక్త మండలి స్వాములకు నాగుల ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద భిక్ష కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి పూర్మాని మంజుల రామ్ లింగారెడ్డి ఏర్పాటు చేశారు. ఇందులో సుమారు 60 మంది హనుమాన్ స్వాములు భిక్ష కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ జెడ్పిటిసి పూర్మాని మంజుల రామ్ లింగారెడ్డి కుటుంబ సభ్యులకు హనుమంతుని ఆశీస్సులు ఉండాలని హనుమాన్ స్వాములు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## పదవీ విరమణ పొందిన ఆర్మీ జవాన్ కి ఘన సత్కారం

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 08, (ప్రభాతవార్త

పదవీ విరమణ పొందిన ఆర్మీ జవాన్ పంతంగి రవి కుమార్ దంపతులను కళాశాల ప్రాంగణంలో శాలువాతో గణ సత్కారం చేసారు. అత్యంత కీలక ప్రాంతంలో ,హిమాలయాల్లోని మంచు కొండల్లో మన దేశ రాక్షసైై గస్తీ కాస్తూ, దేశ ప్రజలకు రక్షణ కల్పించడంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తన విధులను బాధ్యతాయుతంగా సుదీర్ఘంగా22 సంవత్సరాలపాటు విజయవంతంగా సైన్యంలో తన డ్యూటీ నిపూర్తి చేసి పదవి విరమణ చేసినందున శ్రీ పంతంగి రవి కుమార్ రాచర్ల జూనియర్ కళాశాల యాజమాన్యం మరియు చైర్మన్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం సన్మానించి అభినందనలు తెలిపారు. శ్రీమతి చేపూరి జయశ్రీ , శ్రీ ఏలూరి రాజయ్య ,చైర్మన్ శ్రీ అయిత వెంకటేశ్వర్లు , ప్రిన్సిపాల్ శ్రీమతి పసుపులేటి శైలజ, మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

### అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఈ నెల 14న జిల్లాకేంద్రంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ లక్షి  ్మ కిరణ్ అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలపై పలు ప్రజాసంఘాల నాయకులు, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో మంగళవారం



సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్షీ  ్మ కిరణ్ మాట్లాడుతూ ఈ నెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ప్రభుత్వం తరఫున ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంఘాలు, ఉత్సవ కమిటీ సభ్యులు జయంతి ఉత్సవాలపై తమ సలహాలను, సూచనలను ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక సారధి కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని, ప్రజాసేవలో ఉన్నవారికి అవార్డులు ఇవ్వాలని పలువురు సంఘాల నేతలు అడిషనల్ కలెక్టర్ ను కోరారు. సభ్యుల సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఉత్సవాలు ఘనంగా జరిగేలా చూస్తామని, సాంస్కృతిక బృందం కళాకారుల ప్రదర్శన ఏర్పాటు చేస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, ప్రజా సంఘాల నాయకులు, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సందబోయిన శ్రీనివాస్ ను చిగురుమామిడి మండల, జిల్లా కాంగ్రెస్ పార్టీ



నాయకులు మంగళవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎస్సై ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పిటిసి గీకురు రవీందర్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ చిటుమల్ల శ్రీనివాస్, ఇందుర్తి మత్స్యశాఖ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, పూల లచ్చిరెడ్డి, పోటు మల్లారెడ్డి, దొడ్ల రమణారెడ్డి, పిట్టల శ్రీనివాస్, బొమ్మదేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలు లో న్యాయ విజ్ఞాన సదస్సు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

జిల్లా జైలు ను కరీంనగర్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదరి కే వెంకటేష్ మంగళవారం సందర్శించారు. జైలులో శిక్ష పడిన ఖైదీల యొక్క క్రిమినల్ అప్పీల్ వివరాలు తెలుసుకొని ఎవరైనా ఖైదీలు హైకోర్టులో



అప్పీల్ చేసుకోవడానికి ఆసక్తి ఉన్న ఖైదీల వివరాలు కూడా తీసుకున్నారు. ఖైదీల యోగ క్షేమాలను. భోజన వసతులు, న్యాయ సేవా, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. జైలు లో కాంటీన్, జైలు ఆసుపత్రి ,ములాఖత్ ఫోన్ సౌకర్యం, లైబ్రరి, వంటశాల, జైలు ఇండస్ట్రీలలో పనితీరు బాగా జరుగుతుందని అధికారులను అభినందించారు. ఖైదీలతో మాట్లాడుతూ కొత్త చట్టాల పైన అవగాహన కల్పించారు. మహిళా జైలు ను కూడా సందర్శించి మహిళా ఖైదీలతో మాట్లాడుతూ వారి యొక్క కేసు వివరాలను, బాగోగులను, జైలు లో వారికీ కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. జైలు లో మహిళా ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రైవేట్ లాయరు ను పెట్టుకునే స్తోమత లేని ఖైదీలకు ప్రభుత్వ లాయర్ ను నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి జిల్లా జైలు కరీంనగర్ జి. విజయ డేని , జైలర్స్ పి. శ్రీనివాస్, బి. రమేష్, డిప్యూటీ జైలర్స్ ఏ శ్రీనివాసరెడ్డి, ఎస్ సుధాకర్ రెడ్డి ,ఎల్ రమేష్, అజయ్ చారి, అసిస్టెంట్ డిప్యూటీ జైలర్స్ గార్డింగ్ సిబ్బంది, ఖైదీలు అందరూ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలి...

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్...

మానకొండూర్, ప్రభాతవార్త :

ఈనెల 27న వరంగల్ జిల్లా, ఎలక్కతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రజితోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలోని జీవి రామకృష్ణారావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాన్ని చేపట్టి, టిఆర్ఎస్ పార్టీని ఆవిర్భవించి 25 ఏళ్ళు పూర్తి అవుతున్న సందర్భంగా రజితోత్సవ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కెసిఆర్ రానున్నారని తెలిపారు. ఈనెల 27న ప్రతి పల్లెలో గులాబీ జెండాను ఎగరవేసి సభకు రావాలని పిలుపునిచ్చారు. మానకొండూరు నియోజకవర్గం నుండి సుమారుగా 20వేల మంది కార్యకర్తలను సభకు తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసిలు శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సిద్ధం వేణు, మాజీ సర్పంచులు దేవ సతీష్ రెడ్డి, రామంచ గోపాల్ రెడ్డి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, శాతరాజు యాదగిరి, సందీప్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ విద్యార్థులకు ఆన్లైన్ ఉచిత శిక్షణ

చిగురుమామిడి, ప్రభాత వార్త:

మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలు రాసినటువంటి విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంసెట్ విభాగాల్లో అడ్మిషన్ పొందుటకు గాను ప్రవేశ పరీక్షలలో అత్యున్నత ర్యాంకులు సాధించుటకు ఉచిత ఆన్లైన్ కోచింగ్ ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన ఐదుగురు విద్యార్థులకు జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ జెట్ వారి సౌజన్యంతో ఆన్లైన్ కోచింగ్ క్లాసులు నిర్వహించబడుతున్నాయి. ఈ అవకాశాన్ని మోడల్ స్కూల్ విద్యార్థులు సక్రమంగా వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ కోరారు. రాష్ట్రంలోని మోడల్ స్కూల్ లో చదువుతున్న పేద విద్యార్థులకు కాంపిటీటివ్ పరీక్షలలో అత్యున్నతమైన కోచింగ్ అందిస్తున్నందుకు జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ జెట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు



## ఎలబాక విద్యార్థికి నాలుగవ స్థానం

వీణవంక, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సైన్స్ ఒలింపియాడ్ లో వీణవంక మండలం ఎలబాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పులిపాక జోషెఫ్ అత్యంత ప్రతిభ కనబరిచి సైన్స్ ఒలింపియాడ్ లో 4 వ స్థానం కైవసం చేసుకున్నాడు. దీని పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆ విద్యార్తినిని అభినందించారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి భాద్యత

### -- మండల ఇంచార్జీ రామచంద్రం

వీణవంక, ప్రభాత వార్త:

బిజెపి పార్టీ రాజ్యాంగంను మార్చాలని అవమానపరిచినందున రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు భాద్యత మనందరి పై ఉందని మండల ఇంచార్జి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కల్వల రామచంద్రం, జిల్లా కార్యదర్శి గోపు మల్లారెడ్డి లు అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్



అనే కార్యక్రమాన్ని పరిరక్షించుకునే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మంగళవారం పోతిరెడ్డి పల్లి, లక్ష్మక్కపల్లి, కొండపాక, హిమ్మత్ నగర్, శ్రీరాముల పేట, రామకృష్ణాపూర్ గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆయా గ్రామాల నుండి విచ్చేసిన నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీతో పాటు, రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ లను బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ లో తమ రాజకీయ మనుగడ కోసం స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీనీ, అంబేద్కర్ ల ను అవమాన పరిచినందున, దీన్ని దేశ ప్రజలందరికి తెలిపి, రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వంను గద్దె దించేందుకు మీరంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు సాహెబ్ హుస్సేన్, చిన్నాల ఐలయ్య, గంగాడి తిరుపతి రెడ్డి, యువ నాయకుడు రాకేష్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, శ్రీనివాస్, పంజాల సతీష్, నేతలు బిక్షపతి, రాపర్తి రవి, చేపురి రాజు, బొడిపెళ్ళి సతీష్, పైడి కుమార్, రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్, కొమురయ్య, జడల శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మ్యాడగొని కుమార్, తిరుపతి, నరేష్ తో వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

## ఎంపిడివో కు సమ్మె నోటీస్ అందజేసిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట ఎంపిడివో భీమేష్ కి సమ్మె నోటీస్ అందజేశారు. పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, పంచాయతీ సిబ్బందిని రెండవ పిఆర్సి లోనికి తీసుకోవాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లను ప్రతిపాదించారు. ఈ డిమాండ్లతో రాష్ట్ర నాయకత్వం పలుమార్లు పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ని పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన పంచాయతీరాజ్ మంత్రి సమస్యలపై దృష్టి పెట్టడం లేదని, పలుమార్లు ముఖ్యమంత్రి ని కలవడం జరిగిందని, కానీ మా సమస్యల పట్ల చొరవ చూపడం లేదని అన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్మికులు ఈనెల 19 తర్వాత ఏ క్షణమైన సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండిగ రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి లద్దూనూరి కుమార్, కోశాధికారి మ్యకల్ల రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆసాల సారయ్య, తిరుపతి, రాజ కొమురయ్య, మొగిలి, సంపత్, సదానందం, రమేష్, రవి, స్వామి, ఆదిరెడ్డి, భద్రయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ పమేలా సత్పతి

## విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసిన కలెక్టర్

**కరీంనగర్,ప్రభాతవార్త:**

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ విద్యా సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అల్ఫోర్స్ విద్యాసంస్థ సహకారంతో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణ ఇప్పించారు. ఈ పరీక్ష రాసి మెరిట్ సాధించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానోత్సవ కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జరిగింది. ఒలంపియాడ్ లో మెరిట్ సాధించిన 16 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చే విధంగా ప్రైవేటు యాజమాన్యాలతో గతంలో ఒప్పందం కుదుర్చుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం అన్ని రంగాల్లోనూ రాణించాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అందులో భాగంగా అల్ఫోర్స్ విద్యాసంస్థ 400 మంది ప్రభుత్వ విద్యార్థులకు ఒలంపియాడ్ లో శిక్షణను ఇచ్చిందని తెలిపారు. వారిలో 80 మంది మెరిట్ సాధించగా 16 మందికి మెడల్స్ వచ్చాయని తెలిపారు. మెరిట్ సాధించిన 80 మంది విద్యార్థులకు ఈనెల 24 నుండి మరో దఫా శిక్షణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం సంతృప్తినిస్తోందన్నారు. అవకాశం, వేదిక ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లోని ఎంతోమంది పిల్లలు విజయం సాధిస్తారని నిరూపితమైందని అన్నారు. ఈ వేసవిలో చేపట్టబోయే మరిన్ని శిక్షణ కార్యక్రమాలకు విద్యార్థులు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించి శిక్షణకు పంపించాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో టాలెంట్ ఉందని అన్నారు. వారికి అవకాశాలు ఇచ్చి ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే వివిధ పోటీ పరీక్షలకు హాజరవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్యపై అవగాహన వస్తుందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు ఎప్పుడూ చేయూతనిస్తామని తెలిపారు. రానున్న ఐదేళ్లలో మరిన్ని శిక్షణలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంచి అవకాశాలు వచ్చేలా చూస్తామని అన్నారు. ఒలంపియార్డులో మెరిట్ సాధించిన 80 మందికి ఈనెల 23 నుండి వచ్చే నెల 11 వరకు మరో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. శిక్షణకు అయ్యే ఖర్చు అంతా తామే భరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, భవిత కేంద్రాల కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విప్రోసంస్థకి ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థిని

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

గత ఫిబ్రవరిలో విప్రోసంస్థ నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రాంకి అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పి.జి కళాశాల విద్యార్థిని కొంక వైష్ణవి, బి.యస్సి (డేటా సైన్స్) ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం మంగళవారం వెల్లడించింది. ఏప్రిల్ 07న విప్రోసంస్థ నుండి నియామక పత్రాలను ఇమెయిల్ ద్వారా అందుకుంది. విప్రోసంస్థలో స్కాలర్ ట్రెయినీ ఉద్యోగంతో పాటు ఉన్నత విద్యాభ్యాసానికి స్కాలర్షిప్ నీ గెలుచుకున్నాట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినులకు నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలతో ఉద్యోగాల ఎంపికలలో రాణిస్తున్నారని చెప్పారు. ఇప్పటి వరకు జరిగిన ఇంటార్వలలో వైష్ణవి ఎంపిక అయిందని ,మరి కొద్దిమంది విద్యార్థినులు నియామక పత్రాలు అందుకోవాడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జాతీయస్థాయిలో తమ కళాశాల విద్యార్థిని ప్రతిభ కనబరిచి, ఉద్యోగానికి ఎన్నిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, టి.పి.ఓ. విద్యార్థిని తల్లిదండ్రులు, అధ్యాపకబృందం పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

జిల్లా కేన్ద్ర కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోద్దాను మంగళ వారం అదనపు కలెక్టర్ లక్ష్మి ్మ కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి ్మకిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోద్నా వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి న్నాపల్లి శ్రీనివాస్, సిపిఐ పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కల్యాడపు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర పెంచడానికి నిరసిస్తూ సిపిఐ ఆందోళన

**శంకరపట్నం, ప్రభాతవార్త:**

శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర పెంచడంతో వినూతనంగా ఆటో పైన సిలిండర్ పెట్టి తాడుతో అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను 50 రూపాయలు పెంచడాన్ని సామాన్యులకు భారం అవుతుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 500 కే గ్యాస్ ధర ఇస్తుండగా సామాన్యులపై భారం పడే విధంగా కేంద్రం 50 రూపాయలు పెంచడాన్ని వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో గోదారి లక్ష ్మణ్ బిక్షపతి మొగిలి కుమారు పోచయ్య సత్తయ్య శ్రీనివాస్ రవి మురళి నగేష్ సుకుమార్ షాకీర్ ఆటో యూనియన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# కరీంనగర్ వార్త



## విద్యార్థులకు బ్యాగులు, స్టడీ మెటీరియల్ అందజేత

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

మండలంలోని చిగురు మామిడి, ముల్కనూర్ గ్రామాలలో గల పౌల్ట్రీ ఫారాలు, ఇటుక బట్టీలలో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి పని చేస్తున్న సుమారు 25 మంది విద్యార్థులు చిగురుమామిడి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, ముల్కనూర్ గ్రామంలోని మండల



పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేరారు. వీరికి జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతి స్కూల్ బ్యాగులతో పాటు, స్టడీ మెటీరియల్ అందజేశారు. కాగా స్కూలు బ్యాగులను, స్టడీ మెటీరియల్ ను తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో శ్రీ బాస మధుసూదన్, మండల విద్యాధికారి వి పావని గార్లు కలిసి ఆయా పాఠశాల విద్యార్థులకు మంగళవారం రోజున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బడి బయట పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిగురు మామిడి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియా బస్రి, శోభా రాణి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుజాత, శ్రీమతి శారద, ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు బెజ్జంకి ఆంజనేయులు, చెరుకు శ్రీవాణి గ్రామస్థులు పూదరి వేణు, కయ్యం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, స్టడీ మెటీరియల్ అందజేత

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

మండలంలోని చిగురు మామిడి, ముల్కనూర్ గ్రామాలలో గల పౌల్ట్రీ ఫారాలు, ఇటుక బట్టీలలో ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి పని చేస్తున్న సుమారు 25 మంది విద్యార్థులు చిగురుమామిడి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, ముల్కనూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేరారు. వీరికి జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతి స్కూల్ బ్యాగులతో పాటు, స్టడీ మెటీరియల్ అందజేశారు. కాగా స్కూలు బ్యాగులను, స్టడీ మెటీరియల్ ను తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో శ్రీ బాస మధుసూదన్, మండల విద్యాధికారి వి పావని గార్లు కలిసి ఆయా పాఠశాల విద్యార్థులకు మంగళవారం రోజున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బడి బయట పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిగురు మామిడి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియా బస్రి, శోభా రాణి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుజాత, శ్రీమతి శారద, ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు, సీఆర్పీలు బెజ్జంకి ఆంజనేయులు, చెరుకు శ్రీవాణి గ్రామస్థులు పూదరి వేణు, కయ్యం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# రీల్స్ చేయడం ఆపేయ్.. రియల్ లైఫ్‌లోకి వచ్చేయ్..

## పేదలకు చెక్కులు పంపిణీ చేయ్.. ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగిన ప్రణవ్..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ప్రజాస్వామనయంలో పాలకులందరు సేవకులు అన్న విషయాన్ని మర్చిపోయి, హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలోని ప్రజాసమస్యలను గాలికి వదిలేసి సినిమా రీల్స్ చేయడం ఎంటని, రీల్స్ చేయడం అపై.. రియల్ లైఫ్‌లోకి వచ్చేయ్.. పేదలకు పెండింగ్‌లో ఉన్న చెక్కులు పంపిణీ చేయ్.. అంటూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కమలాపూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో నిరుపేదలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి చెక్కులు వచ్చి, మండల ఎంపిడివో కార్యాలయాలలో ములుగుతున్నాయని, వాటిని లబ్దిదారులకు అందించే సమయభావం ఎమ్మెల్యేకు లేకుండ పోయిందని కాంగ్రెస్ నేత ప్రణవ్ ఎద్దేవ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, యడాదిన్నర కాలం గడుస్తున్న తరుణంలో ఇప్పటికి వెయ్యి కోట్ల రూపాయలపైన ఇప్పటికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిందని, కళ్యాణలక్ష్మి చెక్కులను మండల కేంద్రాలకు పంపించిదని, పేదలకు అందవల్సిన చెక్కులను కాంగ్రెస్ నేతలు హుజురాబాద్ నియోజకవర్గంలో పంపిణీ చేస్తే.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కోర్టులను ఆశ్రయించడం, ప్రోటోకాల్ లేవనెత్తడం ఆయనకు అలవాటైపోయిందన్నారు. ఆయన ఎమ్మెల్సీగా ఉన్న రోజుల్లో అక్కడ ఉన్న ఎమ్మెల్యేను వదిలిపెట్టి ఆయన చెక్కులు పంపిణీ చేస్తే.. అది ప్రజాస్వామ్యం.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధులం మేము చెక్కులు పంపిణీ చేస్తే..

ప్రోటోకాల్ లెవనెత్తుతారు. పేదలకు కావల్సింది న్యాయమైన వారి సమస్యలకు పరిష్కరం కావాలి కానీ, ఆధిపత్యపోరు కాదని ప్రణవ్ ఆవేదన వ్యక్తం చేసారు. తక్షణంగా హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ప్రజల కోసం, ప్రజల అవసరాల కోసం, ప్రజల మీద గౌరవంతో అన్ని మండల కేంద్రాలలో ములుగుతున్న కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయాలని ఒడితల ప్రణవ్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసారు. ఎమ్మెల్యే ప్రజల బాధలను గుర్తించకపోతే అన్ని మండలాలలో ప్రజలే ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారుల నుండి వారి చెక్కులను తీసుకోవాలని అందుకు అధికారులు సహకరించాలని ప్రణవ్ విజ్ఞప్తి చేసారు. రీల్స్ చేయడం మీద ఉన్న దృషిని ప్రజా సమస్యలపై పెట్టాలని రాజకీయాలు పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ప్రణవ్ సమావేశంలో నిప్పులు చెరిగారు.

**రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి..** ప్రణవ్ పిలుపు

భారత రాజ్యాంగాన్ని, రాజ్యాంగ విలువలను ప్రతి భారత పౌరుడు తన కర్తవ్యంగా భావించి, విలువలను కాపాడుకోవాలని అందుకు నడుముకట్టి ముందుకు రావాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నేత ఒడితల ప్రణవ్ గత వారం రోజులుగా హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలతో పాటు మంగళవారం కమలాపూర్ మండలంలో ఏఐసిసి పిలుపుమేరకు గ్రామాలలో జోరుగా జైభీం, జైబాపు, జై సంవిదాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ పేరుతో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న పాదయాత్రలకు గడప గడపకు గ్రామాలలో విశేష అధారణ లభిస్తుందని, స్వచ్చందంగా ప్రజలు పాల్గొంటున్నారని ఒడితల ప్రణవ్ హర్షం వ్యక్తం చేసారు. ఇల్లందకుంట, కమలాపూర్ మండలాలలో మండె ఎండలనుసైతం లెక్క చేయకుండా సుడిగాలిలా పర్యటించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట, కమలాపూర్‌లో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను స్మరించుకుంటూ ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ పార్లమెంట్ సాక్షిగా బిజెపి నాయకులు రాజ్యాంగ అవహేళనలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలో న్యాయ సమానత్వం కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయయాత్ర మంచి సత్పలితాలనిచ్చిందని, అదే స్పూర్తితో మనమందరం రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రణవ్ పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని అవమానపర్చిన కేంద్ర హోంశాఖ అమిత్‌షా తన వ్యాఖ్యాలను వెనెక్కి తీసుకుని భారతజాతికి క్షమాపణలు చెప్పాలని, మత విద్వేషాలను రెచ్చగొట్టవద్దని హితబోదచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, వైస్ చైర్మన్ దేశిని అయిలయ్యలతో పాటు సీనియర్ నాయకులు బాలాసాని రమేష్, రవి, నారయణ్‌రెడ్డి, రవీందర్, సదానందం, రమేష్, భిక్షపతి, ప్రభాకర్, శ్రీకాంత్, రోహిత్, అడెపు విజయ, రజిత, ఎల్లమ్మలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులు ఆపండి.. వేట పేరుతో కర్రగుట్టపైకి ప్రజలు రావద్దు..


**భారత కమ్యూనిస్టుపార్టీ (మావోయిస్టు) వెంకటపూరం, వాజేడు కార్యదర్శి శాంత**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, అడపదడప అమలు చేస్తూనే ఏడోవ గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని పున: రుద్దరిస్తామని మాట్లాడిన నేతలు ప్రజల భూములను గుంజుకుంటూ ప్రశ్నించిన వారిని అక్రమ అరెస్టులు చేస్తూ, జైళ్ల పాలు చేస్తున్నారని, అక్కడ కగార్ అపరేషన్ పేరుతో చేస్తున్న పోరాటానికి ప్రాణరక్షణ కోసం మావోయిస్టు దళాలు కర్రె గుట్టపై తలదాచుకుంటే అమాయక ఆదివాసీ ప్రజలను కర్రగుట్టపైకి పంపిస్తున్నారని, దీనితో బాంబులు పేలినప్పుడు ఆమాయక ఆదివాసీ ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, ఇక ఎవరు పోలీసులు ఎంత చెప్పి మభ్యపెట్టిన కర్ర గుట్టుపైకి రాకుడదని, చుట్టు బాంబులు అమర్చామని, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వెంకటపూరం-వాజేడు కార్యదర్శి శాంత మంగళవారం పొద్దుపోయాక విలేకరులకు పంపిన సుదీర్ఘ లేఖలో వివరించారు. ప్రజాపాలన పేరు చెప్పి, ప్రజాసమస్యలపై అనేక దరఖాస్తులు తీసుకుని, వాటిలో ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదని, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడి సాధించుకున్నారని, మావోయిస్టు నేత శాంత తన లేఖలో వివరించారు. ప్రజాస్వామ్యవాదుల దళారి నిరంకుశ ప్రయోజనాల భూస్వాముల ప్రయోజనాలను నెరవేర్చడానికి రైతుల భూములను, ప్రజల భూములను, ఫారెస్టు భూములను ప్రభుత్వం ఆక్రమించి, కార్పోరేట్ సంస్థలకు అందిస్తుందని లేఖలో ఆరోపించారు. భూములపై ప్రశ్నించిన ప్రజలను, ప్రజాసంఘాలు పోరాడుతుంటే వారిని పోలీసులు లాఠీ చార్జీలు చేసి, అక్రమ అరెస్టులు చేసి జైల్లో వేస్తున్నారని, ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని మావోయిస్టు నేత శాంత లేఖలో పేర్కొన్నారు. బహుళజాతి కంపెనీలతో ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలను అమలు చేయడానికి బ్రాహ్మణీయ హిందూ, ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం కగార్ పేరుతో ప్రజలపై, ప్రజాసంఘాలపై మావోయిస్టు పార్టీపై దాడులు కొనసాగిస్తున్నదని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ మావోయిస్టు పార్టీపై దాడులు కొనసాగిస్తున్నదని శాంత లేఖలో పేర్కొన్నారు. కగార్ ఆపరేషన్ పేరుతో చేస్తున్న దాడులలో అనేక మంది మావోయిస్టులు పిఎల్‌జిఎతో పాటు సాధారణ ప్రజలు బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరులు అయ్యారని, అందులో ఆదివాసీ ప్రజలే ఎక్కువగా ఉన్నారని శాంత లేఖలో వివరించారు. ఆదివాసీయేతర ప్రజలను నమ్మిస్తూ, డబ్బులు ఇస్తు ఆశలు కల్పిస్తూ ఇన్‌ఫార్మర్లుగా మార్చుకుంటున్నారని, అలాంటి వారిని వేట.. శికారు పేరుతో కర్రగుట్టపైకి పంపిస్తున్నారని, మా రక్షణ కోసం అమర్చిన బాంబుల దాడిలో వారు పడిచనిపోతున్నారని శాంత లేఖలో పేర్కొన్నారు. ప్రజలారా.. పోలీసుల మాటలు నమ్మి ఇన్‌పార్మర్లుగా డబ్బుకు ఆశపడి మీ కుటుంబాలను కష్టాల పాలు చేసుకోవద్దని కర్ర గుట్టపైకి రావద్దని ప్రజలకు మావోయిస్టు కార్యదర్శి శాంత తన లేఖలో విజ్ఞప్తి చేసారు.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
వెంకటాపురం -వాజేడు ఏరియా కమిటి
పత్రికా ప్రకటన
తేదీ 8. ఏప్రిల్ 2025

# హుజూరాబాద వార్త



## మందకృష్ణ మాదిగ.. మా జాతి సూర్యుడు.. ఆకినపల్లి శీరిష

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

నాటి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు మొదలుకుని, నేటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వరకు గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి, మాదిగ జాతికి ఈ యుగానికే భారత రాజ్యాంగ ఫలాలను అందించిన మా జాతి సూర్యుడు మందకృష్ణ మాదిగ అని, బిఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్



నాయకురాలు, హుజురాబాద్ డివిజన్ లక్ష డప్పుల ఇంచార్జి ఆకినపల్లి శీరిష మంగళవారం మందకృష్ణ మాధిగ కలుసుకుని ఆయనను ఘనంగా శాలువాలతో సత్కరించారు. 30సంవత్సరాల ఉద్యమ పోరాటంలో ఎన్ని అవంతరాలు ఎదురైన ఎన్ని రాజకీయ పార్టీలు హామీలు ఇచ్చి, పక్కకు తప్పుకున్న మొక్కఒని దీక్షతో ఎప్పటికి మాదిగ జాతిని, దాని ఉప కులాలను జాగృతం చేస్తూ, అలుపెరగని పోరాటం చేసి అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో చట్టబద్దత తీసుకువచ్చిన ఘనుడు.. మందకృష్ణ మాదిగ అని, రానున్న తరాలకు మా కడుపులో పుట్టిన బిడ్డలకు, వారి కడుపులో పుట్టబోయే బిడ్డలకు ఆయన ఒక జాతిపితగా మా అందరి గుండెల్లో నిలిచి ఉంటాడని శీరిష కొనియాడారు. రేపు రానున్న రోజుల్లో మందకృష్ణ మాదిగ వెంటనే ఎప్పటిలాగానే అడుగులో అడుగులు వేస్తూ.. మాదిగ జాతి, దాని ఉప కులాలు అందరం ఆయన వెంట కొనసాగుతామని శీరిష తేల్చిచెప్పారు. ఆమె వెంట జిల్లా నాయకులు ప్రవీణ్, ప్రభాకర్, దేవేందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మంగళవారం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శ్రీరాములపల్లి గ్రామంలో నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టి వాడవాడలా తిరుగుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ బూని వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ శ్రీరాములపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రచారం ప్రారంభించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్ళందరూ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మేకల సురేష్, మండల అధ్యక్షులు పెద్ది కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం ప్రవీణ్, ఒదెలు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజు, సంతోష్, పద్మయ, రామస్వామి, రాజేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బ్రాస్ బ్యాండ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

### -బ్యాండ్ పరికరాల సబ్సిడీకి ప్రభుత్వంతో చర్చిస్తా
### -ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**

బ్రాస్ బ్యాండ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి జిల్లా మహా సభలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి శుభకార్యానికి బ్యాండ్ చప్పుడు విధిగా అవసరమని పెళ్లిళ్ల, పేరంటాలు, శుభకార్యాలకు, వాయించే బ్యాండ్ ప్రస్తుతం మరింత ఆదరణ చురగొందని నేడు నిర్వహిస్తున్న ఐదు రోజుల పెళ్లి వేడుకలకు బ్యాండు చప్పుడు అత్యంత కీలకమని అన్నారు. బ్యాండు కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ల దృష్టికి తీసుకువెళ్లి కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించే విధంగా జీవోను అమలు పరిచే విధంగా కృషి చేస్తానని తెలిపారు. బ్యాండ్ పరికరాలను సబ్సిడీపై అందించే విధంగా చర్చిస్తానని అలాగే కార్మికుల కోరిక మేరకు 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇచ్చే విధానాన్ని ముఖ్యమంత్రి ,మంత్రుల దృష్టికి కార్మికుల తో కలిసి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి సహకరిస్తానని అన్నారు. రానున్న తరాలకు బ్రాస్ బ్యాండ్ కళ అంతరించిపోకుండా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ



మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరీ మహేందర్, బ్యాండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పారుపల్లి గణపతి, గర్రెపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, సుర శ్యామ్, మహ్మద్ రఫీక్, బ్రాస్ బ్యాండ్ జిల్లా మండల స్థాయి నాయకులు రాములు, రాజయ్య, సాహెబ్ హుస్సేన్, విజయ్ కుమార్, మల్లయ్య, లింగయ్య, శ్రీకాంత్, జహంగీర్,షాబుద్దీన్, కాజామీయా, తిరుపతి, లతోపాటు పెద్ద సంఖ్యలో బ్యాండ్ కార్మికులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కృషి చేయాలి

**-ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పకడ్బందీగా నమోదు చేయాలి**
**-జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్**
**-ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో సమీక్ష**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



అధికారులు చిత్తశుద్ధితో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కృషి చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, పెద్దపల్లి డిసిపి, మంచిర్యాల డిసిపి అగడి భాస్కర్, జాతీయ ఎస్సీ కమీషన్ సంచాలకులు సునీల్ బాబు, రిసేర్చ్ అధికారి డి.వరప్రసాద్‌లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షి ంచారు. పెద్దపల్లి జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ వివరించారు. గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు నిర్వహించిన సమావేశంలో జారీ చేసిన సూచనలు, పనుల పురోగతి వివరాలను, తమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ సంక్షేమ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, పరిశ్రమల శాఖ, లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పకడ్బందీగా నమోదు చేయాలని, నిందితులకు చట్టం ప్రకారం శిక్ష పడేందుకు వీలుగా అవసరమైన సాక్ష్యాలను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరించాలని, అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని అన్నారు. నిమ్న వర్గాల యువత పరిశ్రమల స్థాపించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలు సబ్సిడీపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. రామగుండం, బెల్లంపల్లిలో ఉన్న ఇండస్ట్రియల్ పార్క్‌లో ఎస్సి ఔత్సాహిక వేత్తలకు భూ కేటాయింపులో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పరిశ్రమలకు సబ్సిడీ సొమ్ము విడుదలయ్యే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ క్రింద వివిధ సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులు మళ్లీ ఎంపిక కాకుండా నూతన లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందించే వివిధ సబ్సిడీలపై ఎస్సీలకు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రభుత్వ పథకాలు అవసరమైన వారు వినియోగించుకునేలా చూడాలని అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం, కులాంతర వివాహాల సబ్సిడీ సకాలంలో అందేవిధంగా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో పోలీసులు అరెస్ట్ చేయడం లేదనే మాట బయట బలంగా వినపడుతుందని, తప్పుడు కేసు కాని పక్షంలో తప్పనిసరిగా విచారించి నిందితులను అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో తీర్పులు వచ్చే విధంగా చూడాలని అన్నారు. చట్టరీత్యా పోలీస్ అధికారులు నడుచుకోవాలని, పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చాలని అన్నారు. జి జిల్లాలో ఎన్టీపీసీ, సింగరేణి, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కింద జరిగే భూసేకరణలో దళితులకు కూడా న్యాయమైన పరిహారం తప్పనిసరిగా అందజేయాలని, పరిహారం అందించిన తర్వాత మాత్రమే భూ బదలాయింపులు జరగాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ క్రింద నమోదైన కేసులలో బాధితులకు చట్ట ప్రకారం పరిహారం అందించామని అన్నారు. బాధితులకు ఉపాధి కల్పన కింద రేషన్ షాప్ డీలర్ షిప్, వారి పిల్లలకు గురుకులాలు, కేజీబీవీ చేర్పించి నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, పెద్దపల్లి, గోదావరిఖని ఎసిపిలు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షా**
**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌పై కలెక్టర్ సమీక్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

నిర్దేశిత సమయంలో నిర్దేశిత గడువులోగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్‌పై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో చేపట్టిన 7 తహశీల్దార్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, రాబోయే జనవరి 1,2026 నాటికి నూతన తహశీల్దార్ కార్యాలయాల ప్రారంభోత్సవం కావాలని అన్నారు. మంథని పట్టణంలో 4.5 కోట్లతో చేపట్టిన సమీకృత కార్యాలయాల సముదాయం పనులను రాబోయే ఉగాది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, డిఆర్‌డిఓ కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త



# ఆర్థిక సహాయం అందజేసిన కొలుముల దామోదర్ యాదవ్

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మల్లెత్తుల లింగయ్య కుమారుడు,రాజు కు వారం రోజుల క్రితం ప్రమాద శాతు యాక్సిడెంట్ జరగాగ హైదరాబాదులోని హాస్పటల్లో చేర్చగా వైద్య ఖర్చు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో జూలపల్లి కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ సభ్యులు ఇట్టి విషయాన్ని చరవాణి ద్వారా కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా కి విషయాన్ని వివరించగా వెంటనే స్పందించి తాత్కాలికంగా మంగళవారం రోజున 10,000/ రూపాయలు పంపించగా ఆట్టి రూపాయలను ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు,అబ్బాపూర్ సభ్యులు కొమ్మ రాజేశం,జూలపల్లి యాదవ సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పేషెంట్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా జూలపల్లి యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ అడగగానే వెంటనే స్పందించి తాత్కాలికంగా 10,000/ ఆర్థిక సహాయం అందించినందుకు కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా కి జూలపల్లి యాదవ సంఘం,గ్రామ ప్రజల పక్షాన ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి యాదవ సంఘం అధ్యక్షులు కొమ్మ ఐలయ్య,మారం వెంకటరమణ,మల్లెతుల నరసయ్య,బాణాల కొమురయ్య, పెద్దల్లో ఐలయ్య,మల్లెతుల కొమురయ్య,మల్లెత్తుల రాజయ్య, మల్లెతుల మల్లేశం,పుట్ట అజయ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రామ దండు నూతన కార్యవర్గం ఎన్నిక

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున రామదండు నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా కొంజర్ల వెంకటయ్య,రఘువీర్ సింగ్, అధ్యక్షులుగా లోక జలపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా బండి రాజయ్య, మెండే మల్లేశం,కోశాధికారిగా అమరగాని పురుషోత్తం,కనపర్తి భాను చందర్, ప్రధాన కార్యదర్శిగా పొలాగాని సతీష్,సహాయ కార్యదర్శిగా నాడెం శ్రీధర్,గౌరవ సలహాధారుగా మేర శ్రీనివాస్,లోక రవీందర్ రెడ్డి,బండి స్వామి, తాటికొండ వేణు,గంగిపెల్లి విద్య సాగర్,మల్లెత్తుల కనకయ్య, ఆర్గనైజేయింగ్ కమిటీ కనపర్తి రాజేష్,కొండ సత్యం,కనపర్తి ఉపేందర్ లను ఏకగ్రీవంగా ఎన్ను కోన్నారు.

# వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



వేసవిలో ఎండ వేడి తీవ్రంగా ఉన్నందున ప్రజలు ఆరోగ్యం పరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి తెలిపారు. వేడి వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు, వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒక ప్రకటనలో తెలిపారు.

# అంతరిక్ష పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

### ఇస్రో, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఆధ్వర్యంలో స్పేస్ ఆన్ వీల్స్ ప్రదర్శన

### రుక్మాపూర్ సైనిక పాఠశాల విద్యార్థులకు అరుదైన అవకాశం

**చొప్పదండి, ప్రభాతవార్త,** అంతరిక్ష విజ్ఞానాన్ని విద్యార్థుల చెంతకు తీసుకువెళ్లాలన్న లక్ష్యంలో భాగంగా, వారికిసులభంగా అర్థమయ్యే రీతిలో ఈ విజ్ఞానాన్ని తెలియజేయాలనే ఆలోచనతో భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ (ఇస్రో), హైదరాబాద్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ గత రెండు సంవత్సరాలుగా స్పేస్ ఆన్ వీల్స్ పేరిట సంచార ప్రదర్శనశాల నిర్వహిస్తున్నాయి. దేశంలోని ముఖ్య పట్టణాలకే పరిమితం అయిన ఈ ప్రదర్శన మొట్టమొదటిసారి గ్రామీణ ప్రాంతాల చెంతకు చేరింది. కరీంనగర్ జిల్లా చొప్ప దండి మండలం రుక్మాపూర్ సైనిక పాఠశాల విద్యార్థుల కోసం మంగళవారం ఈ ప్రదర్శన చేపట్టారు. ప్రత్యేక వాహనంలో ఉపగ్రహ నమూనాలు, లాంచ్ వెహికల్స్, భారత అంతరిక్ష ప్రయోగాల విజయాలు, భవిష్యత్తు ప్రాజెక్టు వివరాలు, అంతరిక్ష విజ్ఞాన సంబంధిత వీడియోలు ప్రదర్శిస్తారు. స్పేస్ ఆన్ వీల్స్ పేరిట ఇస్రో నిర్వహిస్తున్న సంచార వాహన ప్రదర్శన గడచిన రెండేళ్లలో అనేక రాష్ట్రాలలో పర్యటించి లక్షలాది మంది విద్యార్థు లకు అంతరిక్ష పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించింది. విద్యార్థులకు అంతరిక్ష అంశాలను పరిచయం చేయటం, ఆ దిశగా వారిలో ఆసక్తి పెంపొం దించడం, అవగాహన కల్పించడం, ఆసక్తిగల విద్యార్థులు ఈ రంగంలో అవకాశాలు అంది పుచ్చుకొనే ప్రయత్నాలు చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఇంతవరకు పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలలు మాత్రమే ఉపయోగించుకున్న ఈ అవకాశం మొదటిసారిగా రుక్మాపూర్ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల సైనిక పాఠశాలకు లభించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపగ్రహ నమూనాలు, రాకెట్ లాంచింగ్ విధానము, భారత అంతరిక్ష ప్రయోగాల విజయాలు మొదలగు అంశాలను ప్రత్యక్షంగా చూడటం ద్వారా ప్రత్యేక అనుభూతి పొందారు. విద్యార్థులలో అంతరిక్షం పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహద పడింది. ప్రదర్శనలో పాల్గొన్న సైంటిస్ట్ గైడ్లు విద్యార్థులకు ప్రతి అంశాన్ని కూలంకషంగా అర్థమయ్యే విధంగా క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సహనంతో సమాధానాలు చెప్పారు. ప్రదర్శన అనంతరం విద్యార్థులు భవిష్యత్తులో అంతరిక్ష శాస్త్రవేత్తలు కావాలన్న ఆసక్తిని వ్యక్తి పరిచారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో పరిశోధనాత్మక





దృక్పథాన్ని పెంపొందించడానికి దోహద పడతాయనీ, భారత అంతరిక్ష విజ్ఞానాన్ని అందరికీ చేరవేయడంలో ఇస్రో చేస్తున్న కృషి అభినంద నీయమని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు. స్పేస్ ఆన్ వీల్స్ ద్వారా రీచ్ ది అన్ రీచబుల్ లక్ష్యాన్ని విద్యార్థులకు వివరించిన గైడ్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ టీ. శంకర్ ప్రసాద్ లను పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసీ రావు, ప్రిన్సిపల్ కాళహస్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గౌతమి కృష్ణకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆర్నకొండ రాగంపేట రోడ్డు మరమ్మత్తులు ఆదేశించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్

**చొప్పదండి. ప్రభాతవార్త,** మండల పరిధిలోని ఆర్నకొండ రాగంపేట గ్రామాల మధ్య రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలకు రాకపోకలకు తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదురయ్యాయి గత కొద్ది రోజుల కిందట కురిసిన అకాల వర్షాల వల్ల ఆ గుంతలలో భారీ స్థాయిలో నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు దీనిని రాగంపేట గ్రామస్తులు వీడియో తీసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు వాట్సాప్ లో పెట్టారు. దీనిపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు .మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు వెంటనే మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్ స్పందించి తన సొంత ఖర్చులతో ఆర్నకొండ రాగంపేట గ్రామాల మధ్య ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు సుమారుగా 40 ట్రిప్పులకు పైగా మొరాన్ని పోసి ట్రాక్టర్ తో చదును చేయించి మరమ్మత్తులు చేపట్టారు. దీనితో గ్రామస్తులు హర్షం వెలిబుచ్చారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎమ్మెల్యే స్పందించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొంటున్నారు తన సొంత డబ్బులతో



మరమ్మత్తులు చేయించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీమహేష్ ను అర్నకొండ రాగంపేట గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈర్ల స్వామి జక్కుల అనిల్ కుమారస్వామి కాంగ్రెస్ యువజన అధ్యక్షులు నల్లల అఖిల్ మామిడి రాజేశం కళ్లెం రవీందర్ రెడ్డి బూస భీమయ్య తదితరులు పాల్గొన్నారు

# వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం

<u>చొప్పదండి ప్రభాతవార్త,</u>



మండల పరిధిలోని రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించగా విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలిచారు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆర్నకొండ వెటర్నరీ డాక్టర్ రామకృష్ణ బహు మతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కర్ర వెంకటరామిరెడ్డి శ్రీనివాస్ రాజీయుద్దిన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు కర్ర వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# ఆదర్శ పాఠశాలలో క్రీడ సామాగ్రి చోరీ.

<u>*గంగాధర.. ప్రభాతవార్త*</u>




గంగాధర మండలం న్యాలకొండన్నపల్లి లోని ఆదర్శ పాఠశాలలో చోరీ జరిగినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ. మంగళవారం గంగాధర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. వంశీ కృష్ణ తెలిపారు. ఈ నెల 5 న సీసీ కెమెరాలు పాఠశాలలో ఏర్పాటు చేయగా. వాటిని నిన్న పర్యవేక్షి ంచే క్రమంలో నిన్నటి/ మొన్నటి దృశ్యాలు కనిపించడం లేదు అని కెమెరా ఉన్న ప్రదేశం చూస్తే కెమెరా కూడా లేదు మరియు క్రీడ రూమ్ ను పరిశీంచగా క్రీడలకు సంబంధించిన బ్యాట్లు, వికెట్లు, మరియు గడియారాలు. చోరీ అయాయి అని గుర్తించి, స్థానిక గంగాధర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇట్టి ఫిర్యాదు పై ఎస్ఐ వంశీ కృష్ణ మాట్లాడుతూ.. వీటి మొత్తం విలువ సుమారు 15000/ వరకు ఉండొచ్చు అని ఎస్ఐ తెలిపారు, కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేస్తాం అన్నారు..

## చొప్పదండి వార్త




# విగ్రహ ప్రతిష్టాపనకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

<u>చొప్పదండి ప్రభాతవార్త,</u>



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారాముల ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనకు రావాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నుఆలయ కమిటీ గ్రామస్తులు ఆహ్వానించారు ఈనెల 12 నుండి 14 వరకు సీతారాముల విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ మాజీ జెడ్పిటిసి దుంపల మోహన్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గొల్లపూడి శ్రీకాంత్ వెల్మ బాపురెడ్డి గద్దె తిరుమల్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటిన ఆర్నకోండ గ్రామస్తులు

### గ్రామస్తుల ఆర్థిక సహకారంతో అంత్యక్రియలు



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామస్తులు మాన వత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు మంగళవారం ఆర్నకోండ గ్రామంలోని ప్రసాంజనేయస్వామి దేవాలయం లో అర్చకులు గా పనిచేస్తున్న నమిళికోండ మురళి కృష్ణ సతీమణి ఆకస్మికంగా మృతి చెందడంతో వారి వద్ద చిల్లిగవ్వ లేక పోవడంతో ఆర్నకొండ గ్రామస్తులంతా మానవత్వాన్ని చాటుకొని ఆయన కు అండగా నిలిచారు. ఆయనబార్య దహన సంస్కారాలు చేద్దామన్న చేతిలో చిల్లిగవ్వ లేదు. ఆలయ బాధ్యులు..గ్రామం పెద్దలు పలువురు ప్రజలు మనిషికింత అని వేసుకోని ఒకే గంటలోనే సూమారు రూ యాభై వేలు పోగుచేసి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. మిగిలిన సొమ్మును దినకర్మ నిర్వహణ కు పూజిరికే అందిస్తామని గ్రామస్తులు తెలిపారు .పదేళ్ళ క్రితం ఆర్నకోండ ప్రసాంజనేయ స్వామి దేవాలయం లో పూజారిగా పనిచేయాటానికి వచ్చిన మురళి కృష్ణ పెదారికాన్ని జయించలేకపోయాడు దీంతో గ్రామస్తులంతా ఆయనకు అండగా నిలిచారు దానసంస్కార కార్యక్రమాలు అన్నిదగ్గరుండి నిర్వహించారు. .

# పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ నిరసన

<u>*చిట్యాల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త*</u>


కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు, పెట్రోల్ డీజిల్ పైన రెండు శాతం పన్ను పెంచడాన్ని వ్యతిరేకిసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో చిట్యాల కనకదుర్గమ్మ సెంటర్ దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనేకమార్లు ధరలు పెంచుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడడం . ఖయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, మండల నాయకులు బొలుగురి లింగయ్య, ఎస్కే షరీఫ్, వెంపటి శ్రీనివాస్, దేశ గాని బాలరాజు, గుండాల సత్తయ్య, పి. దేవేందర్, నర్రా శేఖర్ రెడ్డి జే.స్వామి పాల్గొన్నారు.

# మూఢనమ్మకమ్మతో బోరు వేసిన రైతు... మిషన్ భగీరథ పైపుకు డ్యామేజ్

చందుర్తి ఏప్రిల్ 8 ప్రభాతవార:



మూఢనమ్మకంతో ఓ రైతు బోర్ వేయగా మూఢనమ్మకం బెడిసి కొట్టడంతో బోరు మిషన్ ఏకంగా మిషన్ భగీరథ పైప్ లైన్ కు తగలడంతో మిషన్ భగీరథ పైప్ పగిలింది.



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో రాజు అనే రైతు వెంకటేశ్వర స్వామి ఆలయం వెనకాల సోమవారం అర్ధరాత్రి అనుమతి లేకుండా బోర్ వేసే క్రమంలో మిషన్ భగీరథ పైపుకు తగల డంతో మిషన్ భగీరథ పైపు పగలడంతో నీళ్ల వృధాగా పోయా యి, మంగళవారం వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ నీళ్ల వృధాగా పోవడంతో విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పగిలిన పైప ్లైనుకు జెసిపి ద్వారా మరమ్మత్తులు చేపట్టారు. రాజు ప్రభుత్వ భూమిని ఆనుకుని బోర్ వేసినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది, పంచాంగం చూసే వ్యక్తిని ఆశ్రయించడంతో ఇదే ప్రాంతంలో నీళ్ల ఎక్కువగా ఉన్నాయని చెప్పడంతో అక్కడ బోర్ వెయ్యగా ఈ సంఘటన చోటుచేసుకుంది, ఈ విషయమైన చందుర్తి తాహాసిల్దార్ శ్రీనివాస్ ను వివరణ కోరగా మూడపల్లి గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా బోర్ వేసిన సంఘటన తమ దృష్టికి వచ్చిందని బుధవారం పూర్తిస్థాయిన విచారణ చేపట్టి బాధ్యునిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు

# కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గు చేటు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొండ దేవయ్య కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గు చేటని మున్నూరు కాపు మండల అధ్యక్షులు కచ్చకాయల బాలరాజు అన్నారు. సోషల్ మీడియా ద్వారా, పత్రికల ద్వారా కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులను మోసగించిందని కొండ దేవయ్య విమర్శించడం సరైంది కాదని పేర్కొన్నారు. మున్నూరు కాపులను అడ్డు పెట్టుకొని ఎంతగానో లబ్ధి పొంది రాష్ట్రంలో మున్నూరు కాపులు రెండుగా విడిపోవడానికి కారణం అయిన కొండ దేవయ్యకు కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు లేదని అన్నారు. మున్నూరు కాపు ముద్దుబిడ్డను ఒక ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మనకు ఎంతగానో న్యాయం జరిగినట్టు ఉంటుందని, ఏ రోజు కూడా సపోర్ట్ చేయలేదని, అలాంటి మీరు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడటం సరికాదని అన్నారు. మరోసారి విమర్శలకు దిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఇకనైనా విమర్శలు మానుకొని మున్నూరు కాపులకు సేవ చేసే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్కం మల్లేశం, దండు విష్ణు, సాసాల రాజారాం,



సాసాల మల్లారెడ్డి, ఉప్పల గంగయ్య, బాధవేణి బాలరాజు, ఆవురం సురేష్, నారాయణ, మల్లయ్య, శ్రీనివాస్, చల్ల అంజయ్య, నరేష్ తదితరులున్నారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈవో పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

కొనరావుపేట, ప్రభాతవార్త:



కోనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం వైభవోపేతంగా హనుమాన్ శోభాయాత్ర జరిగింది. హనుమాన్ మాల ధారణ స్వాములు హనుమాన్ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులకు స్వాగతం పలికారు. మహిళల కోలాటాలు, హనుమాన్ దీక్షపరుల ఆటపాటల నడుమ ఊరేగింపు కొనసాగింది. హనుమాన్ నామస్మరణ మండల కేంద్రంలో మారుమోగింది. ఈ ఊరేగింపులో హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌ను అడ్డుకున్న రైతులు

– టిప్పర్లు, జెసిబి ఆపి నిరసన

కొనరావుపేట, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలం బావుసాయి పేట గ్రామంలో ఇసుక రీచ్‌ను రైతులు మంగళవారం అడ్డుకున్నారు. దీంతో ఇసుక రీచ్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలిస్తున్న వాహనాలను రైతులు అడ్డుకున్నారు. గత రెండు నెలల నుంచి ఇసుక తవ్వకాల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, దీంతో పొలాలు ఎండిపోతున్నాయని, పొలాలకు నీరు లేక పంటలు నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్లను నిలిపివేసి కలెక్టర్ స్పందించి, ఇసుక రీచ్‌ను ఆపివేయాలని కోరారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి అక్కడికి చేరుకొని ఇసుక రీచ్‌కు పర్మిషన్ ఉందని, మీకు ఇబ్బందికాకుండా ఇసుకను తీసేలా పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని రైతులతో తెలిపారు. దీంతో వారు నిరసన విరమించారు.

# పోచమ్మ గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాలా గ్రామంలో మంగళవారం రోజున గ్రామ పంచాయతీ ఆవర ణలో గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. కుల సంఘాల సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామ పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి నూతన కమిటీ ఏర్పాటు చేశారు. పోచమ్మ గుడి నిర్మాణానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్ రెడ్డి లక్ష రూపాయల విరాళం సభ్యులకు అందజేశారు. రాజశేఖర్ రెడ్డిని కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు గతంలో కూడా గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి తమ వంతుగా విరాళం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నూతన కమిటీ సభ్యులు, గ్రామంలోని వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య

## ముడపల్లిలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

చందుర్తి ఏప్రిల్ 8 ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాలను గర్భవతులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఐ సి డిఎస్ ప్రాజెక్టు అధికారిని సౌందర్య అన్నారు, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఐసిడిఎస్, అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గర్భవతి అయినప్పటినుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు, గర్భవతుల ఎత్తులు, బరువులు తీశారు, అంగన్వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణీలు బాలింతలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు, అంగన్వాడి కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం తీసుకుని తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్నారు, గర్భవతి అయిన వారు జన్మనిచ్చిన అనంతరం రెండు సంవత్సరాల వరకు తల్లి పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు,ప్రతి నేల తల్లుల బరువులు తెపించుకుంటూ బిడ్డయొక్క అభివృద్ధి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు, అంగన్వాడి కేంద్రంలో లబించే అన్ని పోషకాలను సద్వినియోగం చేసుకోవాలి సూచించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్ అంగవాడి ఉపాధ్యాయులు పద్మ, రాదిక తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలో మరిగడ్డ తో పాటు మిగతా గ్రామాల్లో కూడా పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించి గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్షం

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండల కేంద్రంలోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్షం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ గంగ లక్ష్మి మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 22 వరకు పోషన్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణుల, బాలింతల, పిల్లల బరువులు చూడటం, గర్భిణీ స్త్రీ సంరక్షణపై, ఇంటిలో ఉన్న వారికి, భర్తకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ కె.సువర్ణ, అంగన్‌వాడీ టీచర్ నర్మద, ఆయాలు, పిల్లలున్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కొనరావుపేట, ప్రభాతవార్త.



లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కొనరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ కొనరావుపేట బ్రాంచ్ మెనేజర్ సంజీవ్, బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సెలర్ వెంకట రమణ విద్యార్థులకు బ్యాంకింగ్, వివిధ రకాల ఖాతాలు, బ్యాంక్‌లు అందించే రుణాలపై వివరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే, 1930లో నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు నివేదించవచ్చని, లేకపోతే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

## మూడు గ్రామాల్లో అపూర్వ స్వాగతం

చందుర్తి ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల ఇన్చార్జి సంగీతం శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి, ఎనగల్ జోగాపూర్ గ్రామాల్లో మంగళవారం రోజున జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అంబేద్కర్, గాంధీ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరి రక్షి ంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, మూడు గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ కోసం చేపట్టిన కాంగ్రెస్ పాదయాత్రకు భారీ స్పందన లభించింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ముస్కు మల్లారెడ్డి, కటకం మల్లేశం, పల్లపు ఇసాక్, ఏనుగుల లచ్చిరెడ్డి,



బుర్ర వెంకట్ గౌడ్, ఎనగంటి శంకర్, గసికంటి ప్రభాకర్, లింగంపల్లి సత్తయ్య, పశుల ప్రణయ్, అజయ్, గంట మల్లేశం, నాగం గణేష్, శ్రీనాథ్, సంతపురి బాలు, న్యాత దాసు, లింగంపల్లి బాబు, నాగరాజు, పులి సత్యం గౌడ్, దారం చంద్రం తో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలను పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు పనులు చేసే క్రమంలో కూలీలపై తేనెటీగలు దాడి చేయడంతో ఈ దాడిలో 11 మంది కూలీలకు తీవ్రమైన గాయాలు కావడంతో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను ప్రజాసంఘాల నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా



నాయకులు మాటా ్లడుతూ తేనెటీగల దాడికి గురైన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు ఉపాధి హామీ పథకంలో పని చేసే కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీఓ శేషయ్య సూరి, ఎపిఓ సదానందం, టెక్నికల్ అసిస్టెంట్ సారమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, ప్రజాసంఘాల నాయకులు బూడిద గణేష్, ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్, మంథని లింగయ్య, బావు రవి, తదితరులు పాల్గొన్నారు.

# గంగాదేవి బీరన్న కొలుపు ఉత్సవాలు

రామగిరి ప్రభాతవార్త:




రామగిరి మండలం బేగంపేట గ్రామంలో యాదవుల కులదైవమైన గంగాదేవి బిరన్న ఉత్స వాలు నేటి బుధవారం నుండి 17వ తారీకు గురువారం వరకు ఉంటాయని గొల్ల కురుమలు తెలిపారు. మండలంలోని ప్రజలందరూ వచ్చి ఈ యొక్క పండుగను విజయవంతం చేయాలని ప్రతి 9 సంవత్సరాలకు ఒకసారి ఈ పండుగను నిర్వహిస్తామని అన్నారు. ఈ పండుగకు వచ్చి గంగాదేవి బిరన్నను మొక్కుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఒగ్గుడోలు డప్పు చప్పుల్లతో వారం రోజులపాటు ఊరిలో పండగ వాతావరణం నెలకొంటుందని కావున భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గంగాదేవి బీరన్న దేవుళ్ళ కృప కటాక్షాలు పొందాలని గొల్ల కురుమ యాదవ సంఘం నాయకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# నాగేంద్ర స్వామి ఆలయ ఆవరణకు చేయూత

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని రాయపేట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ సంతాన నాగేంద్ర స్వామి ఆలయ ఆవరణలో కాంట్రాక్టర్ జిన్న శ్రీనివాసరెడ్డి సహకారంతో మంగళవారం చేపట్టిన ఫ్లోరింగ్ పనులను మండల మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఫ్లోరింగ్ పనులను ప్రారంభించారు. ఆలయంలో ఫ్లోరింగ్ కు సహకరించాలని వెన్నంపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ జిన్న శ్రీనివాసరెడ్డిని అడగగానే వెంటనే స్పందించి ఆలయ ఆవరణలో ఫ్లోరింగ్ పనులు చేపట్టినందుకు జిన్నా శ్రీనివాసరెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల జనార్ధన్ రెడ్డి, భూమి రెడ్డి, ఉమ్మారెడ్డి తిరుపతిరెడ్డి, వంగల రవీందర్ రెడ్డి మేకల రాజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మేకల తిరుపతి వంగల తిరుపతిరెడ్డి బోయిని ఐలయ్య చందర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**- ఒక్కొ వ్యక్తికి 6 కిలోల చొప్పన సన్న బియ్యం ఇందుకు నిదర్శనం**

**- మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్**

ముత్తారం, ప్రభాతవార్త:



పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో మరెతర రాష్ట్రంలో లేని విధంగా రేషన్ కార్డులో ఉన్న ప్రతి లబ్ధిదారునికి 6 కిలోల చొప్పన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం అందించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చిందని, ప్రధానంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసిందని అన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీలో పరిమితి పెంపు, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇలా అనేక పథకాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో మంథని నియోజక వర్గంలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని అన్నారు.

# పోయిన మొబైల్ ఫోన్‌ను అప్పగించిన ఎస్ఐ

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ పోయిందని మూల భరత్ రెడ్డి అనే వ్యక్తి పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై దీకొండ రమేష్ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న భరత్ రెడ్డి యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఐ ఎం ఈ ఐ నెంబర్లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా డబ్ల్యూ డబ్ల్యూ సార్ డబ్ల్యు సైరు గోవి ఇన్ వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయాగ సి ఈ ఐ ఆర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్డ్ డీటైల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ కార్డు వేసిన ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ను పోత్కపల్లి ఎస్ ఐ రమేశ్ రికవరీ చేశారు ఇట్టి 18 వేల రూపాయల విలువగల సెల్ ఫోన్ ను మంగళవారం బాధితుని తండ్రి సంపత్ రెడ్డికి పోలీస్ స్టేషన్లో ఎస్సై అందజేశారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోను పోగొట్టుకున్నట్లయితే పైన తెలిపిన సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ను వెబ్సైట్లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్ ను సులువుగా పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




# ఉపాధి హామీలో ఫోటోయాప్‌ను తొలగించాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం మల్లెపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానం వల్ల కార్మికులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పని దిగిన తర్వాత ఫోటోల కోసం గంటల తరబడి మండుటెండలో కార్మికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని అలాగే మొబైల్ ఫోనుకు సిగ్నల్ అందక ఫోటోలు తీయడంలో తీవ్ర అంతరాయం కలుగుతుందని అన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు పెట్టే కొలతల వలన కార్మికులకు కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు. పనులు ప్రారంభమైన నాటి నుండి బిల్లులు ఇవ్వలేదని అన్నారు ఆత్మీయ భరోసా కింద లబ్ధిదారులకు ఆర్థిక సాయం ఇవ్వలేదని విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఫోటో యాప్ ను తొలగించి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి ఆత్మీయ భరోసా సహాయం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉపాధి కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులు తాగునీటి సమస్యలు పట్టించుకోరా

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి**

మంథనిరూరల్ ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ అధికారులు తాగునీటి సమస్యలు పట్టించుకోవాలని,



తక్షణమే నీటి కొరత లేకుండా తీర్చాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్ మంగళవారం ఒక్క ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పుడిప్పుడే ఎండలు మొదలవుతున్న సందర్భంలో వచ్చే వేసవికాలం దృష్ట్యా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు బోయినపేటలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఖాళీ బిందెలతో మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేస్తామని ఆయన తెలిపారు.

# కొండగట్టుకు పాదయాత్ర

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ చెల్కల తిరుపతి కుమారుడు చెల్కల ఆదిత్య మంగళవారం కొండ గట్టుకు పాదయాత్ర ప్రారంభించాడు. మరో నాలుగు రోజులలో జరిగే జయంతి కార్యక్రమాలకు ఆయన కొండగట్టుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున బుగ్గారం మండలంలోని గంగాపూర్ గ్రామంలోని రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తాసిల్దార్ అబ్దుల్ మజీద్ ఎంపీటీవో ఇన్చార్జి అబ్జల్ మియా అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు అనంతరం గంగాపూర్ గ్రామంలోనీ సామాన్య కుటుంబానికి చెందిన నివాసంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండించి నాయకులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను అందజేసే విధంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని, పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలకులు పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయలేదని, ఈ రోజు దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ నిరక్ష ్యం వహించరాదని ఈ సందర్భంగా తెలిపారు కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద చికిత్సకు అండగా గ్రామస్తులు

గొల్లపల్లి ప్రభాతవార్త :



సెంట్రింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న పశుల రాజు సెంట్రింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు పై నుండి కింద పడటంతో చేతు ,ప్రక్కటెముకలు విరిగాయి. జగిత్యాల లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆర్థిక పరిస్థితిని గమనించిన స్థానికులు ఆర్థిక సహకారం అందించి అండగా నిలిచారు. గొల్లపల్లి మండలంలోని శంకర్రావు పేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన పసుల రాజు సెంట్రింగ్ కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తుంటాడు కొద్దిరోజుల క్రితం సెంట్రింగ్ పని చేస్తుండగా పై నుండి కింద పడటంతో చేయి, పక్కటెముకలు విరిగాయి ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించిన అనంతరం శస్త్ర చికిత్స కు మూడు లక్షల రూపాయలు ఖర్చవుతాయని డాక్టర్ తెలిపారు. దీంతో చికిత్సకోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన స్థానిక యువకుడు సుద్దాల శేఖర్ సోషల్ మీడియా ద్వారా వారికి చికిత్సకు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. స్పందించిన గ్రామస్తులు ఆర్థిక సహకారం అందించగా మంగళవారం రోజున 25 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అండగా తామంతా ఉన్నామని ఆందోళన చెందవద్దని మనోధైర్యం కల్పించారు దాతలు సహకరించి నిరుపేద కుటుంబానికి చికిత్సకు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుద్దాల శేఖర్, మిట్టపల్లి రమేష్ ,గాజుల సతీష్ గౌడ్, గుర్రం రంజిత్ , గోలి గణేష్, బొల్లి మహేష్ తదితరులు ఉన్నారు.

## బడిబాట కర పత్రికను ఆవిష్కరించిన శైలేందర్ రెడ్డి

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ప్రాథమిక పాఠశాల కొండాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను తెలిపే విధంగా బడిబాట కరపత్రికను ముద్రించి పాఠశాలలో ప్రవేశాలను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలని గ్రామ విద్యాభిమానులు ,పీసీసీ కార్యవర్గ సభ్యులు శైలేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చే విధంగా విద్యార్థుల తల్లి తండ్రులను ప్రోత్సహించడం జరిగిందని, ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుక్క మల్లికార్జున్ ఉపాధ్యాయులు ప్రణీత, లావణ్య, సత్తయ్య , కిషోర్ కుమార్ , తల్లిదండ్రులు జితేందర్ , గ్రామస్థులు పాల్గొన్నారు,

## అంగన్వాడిలో కేంద్రాలలో పోషన్ పక్వాడా

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలంలోని ఇబ్రహీం నగర్ అంగన్వాడి సెక్టర్ పరిధిలోని శ్రీరాముల పల్లె, రాపల్లి, వెంగలపూర్ ,తిరుమలాపూర్, ఇస్రాజ్ పల్లి, రాగపట్నం ,నంది పల్లె, శంకర్రావుపేట ,బొంకూర్ గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జ్యోతి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గూర్చి గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పిల్లలకు పౌషి ్టకాహారం అందించాలని తల్లులకు సూచించారు. ప్రతి నెల పిల్లల ఎత్తు, బరువులను చెక్ చేసుకోవాలని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రాజేశ్వరమ్మ, లక్షి ్మ, రమాదేవి ,రాధ, వీ రమాదేవి ,సుశీల, సరోజన, హేమలత, రజిత ,సత్యమ్మ ,వనిత, విజయ గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండల కేంద్రంలో మంగళవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా మేడ వేణి శ్రీనివాస్, పిట్టల స్వరూప, ముఖ్య సలహాదారులుగా ఎండి బాబా, జంగ మహేందర్ యాదవ్, బొమ్మగాని సతీష్ గౌడ్, అధ్యక్షులుగా అమరపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులుగా అర్ధవెల్లి రాము, మద్దునాల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కంసాని ఎల్లయ్య, కోశాధికారిగా: గుమ్మడి శివకృష్ణ, ప్రచార కార్యదర్శిగా రాచమల్ల సత్యనారాయణ, ఎం డీ రఫ్ఫీ ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులుగా దేవి జనార్ధన్, బొల్లి స్వామి కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్, దేవి రాజలింగయ్య, జాడి రాజన్న, సుంచ మల్లేశం, వ్యవహరించారు.

## ఎమ్మెల్యేకు శ్రీరామ నవమి తీర్థప్రసాదాలు అందజేత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శ్రీరామ నవమి శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను మంగళవారం విద్యానగర్ రామమందిరం ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ అశోక్ రావు ఈ ఓ సురేందర్, డైరెక్టర్ లు గోపాల



కృష్ణ, చుక్క మహేందర్ ,డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అర్చకులు రంజిత్ కుమార్ ఆచార్య, నాయకులు చిట్నీని రవీందర్ రావు, శరత్ రావు, ప్రభాత్ సింగ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## హోరా హోరీగా ఎడ్ల బండ్ల పోటీలు

గొల్లపల్లి ప్రభాతవార్త :



శ్రీరామనవమిని పురస్కరించుకొని గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలం లోని ఆత్మకూరులో ఆలయ కమిటీ ల ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. ఆత్మకూరులో నిర్వహించిన పోటీలలో మొదటి బహుమతి షేక్ అయాన్ తీర్మలాపూర్, రెండవ బహుమతి క్యాతం జితేందర్ జగదేవ్ పేట, మూడో బహుమతి షేక్ బాష్మియా తీర్మలాపూర్ గెలుపొందారు. గొల్లపల్లిలో దొబ్బాటి సాయి వెంకట్ సీతారాంపూర్ మొదటి బహుమతి పావుతులం బంగారం దాత కనుకుట్ల లింగారెడ్డి, షేక్ అయాన్ తీర్మలాపూర్ రెండవ బహుమతి 120 గ్రా వెండి దాత నల్ల స్వామిరెడ్డి, రొడ్డ మధుకర్ మందమర్రి, పెంజర్ల కొమరయ్య ఆత్మకూర్ లు మూడవ బహుమతి 80 గ్రా వెండి దాత ఆవారి చందు అందజేశారు. విజేతలకు ఆలయ ధర్మకర్త అనంతల భూమయ్య, దాతలు బహుమతులను అందజేశారు. పోటీలను తిలకించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో త్రాగు నీరు, భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్ బాల్ క్రీడాకారినికి ప్రభుత్వ విప్ ఆర్థిక ప్రోత్సాహం

### -5000 రూపాయలు అందించిన శైలెందర్ రెడ్డి

ఎండపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన బైకని శరణ్య జాతీయ ఫుట్‌బాల్ జట్టు కు ఎంపికైనందుకు హర్శిస్తూ ప్రోత్సాహ బహుమతిగా 5000 రూపాయలు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 5000 రూపాయలు ఆర్థిక ప్రోత్సాహాన్ని, పీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ద్వారా అందించి క్రీడాకారులకు బాసటగా నిలిచారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భవిష్యత్తులో ప్రభుత్వ క్రీడా కోటాలో అన్ని విధాలుగా సహాయం చేస్తానని ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి ,బూరగడ్డ శీను, మన్నే జితేందర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభ్యున్నతే నా లక్ష్యం

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**-రోడ్డు పనులను ప్రారంభించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు**

**- బండి సంజయ్ కుమార్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల, ప్రభాతవార్త:





కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని విధాల అభివృద్ధి చేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం రోజున కేంద్ర ప్రభుత్వ నిధులు 65 లక్షల రూపాయలతో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో చేసిన అభివృద్ధి పనులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఎన్నికల తర్వాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ముందుగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు మండలంలోని పూడూరు బస్టాండ్ నుండి కొడిమ్యాల అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీతో కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అదేవిధంగా శివాజీ చౌక్ వద్ద శివాజీ వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం శివాజీ చౌక్ నుండి కొడిమ్యాల అంగడి బజార్ వరకు కేంద్ర ప్రభుత్వ నిధులు 65 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ఆయన ప్రారంభించారు. కొడిమ్యాల మండలంలో 3.5 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు. రాజకీయాలకతీతంగా కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చూపిస్తామని ఆయన అన్నారు. అందుకోసం రాబోయే రోజుల్లో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తానని అన్నారు. ఇది మూడు కోట్ల 50 లక్షల రూపాయల కేంద్ర నిధులలో 23 లక్షల 50 వేల రూపాయలు ఎంపీ నిధులు అని మిగతా రెండు కోట్ల 59 లక్షల రూపాయలు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులే అని ఆయన అన్నారు. వీటిలో 2 కోట్ల 59 లక్షల రూపాయలతో మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో వేసిన సిసి రోడ్లను, కిచెన్ షెడ్స్, కమ్యూనిటీ హాల్స్, పిఎసిఎస్ భవనాల అభివృద్ధి పనులను బండి సంజయ్ పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి జరుగుతుందని ఎన్నికల వరకే రాజకీయాలని అనంతరం అభివృద్ధియే లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రాష్ట్రంలోని మండలాలు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఎమ్మార్వో రమేష్, ఎంపీడీవో స్వరూప, పంచాయతీరాజ్ అధికారులు, చొప్పదండి మాజీ శాసనసభ్యులు బొడిగె శోభ, బిజెపి మండల అధ్యక్షులు బండ నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కొడిమ్యాల ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింహారావు, కొడిమ్యాల తాజా మాజీ సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి, బిజెపి మండల శాఖ నాయకులు తిరుపతి రెడ్డి, నాంపల్లి రాజేశం, శ్రీనివాస్ రెడ్డి హరీష్, బండలింగారెడ్డి, బుచ్చి రాములు, శేఖర్, శోభన్, మచ్చ రాజు, రాకేష్, భూమేష్, చిరంజీవి, మహేందర్, నాగరాజు, ప్రశాంత్, సాయిబాబా, రాజు, తిరుపతి, శ్రీనివాస్, విక్రమ్, భాజపా, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహ పంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో మంగళవారం రోజున సన్న బియ్యం లబ్దిదారుడు కోల సంజీవ్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నాన్ని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని పేర్కొన్నారు ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని రైతులు ఈ సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొన్నారు సన్న రకం పండించిన వారికి క్వింటాలుకు 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యమమే లక్ష్యంగా పయనిస్తున్నదని వారు తెలిపారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు శ్రీమంతులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వాన్నిదని పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు ముఖ్యమంత్రి వినూత్నంగా ఆలోచన చేసి సన్నబియ్యం పథకాన్ని అమలు చేయడం తో పేద ప్రజల మనసును దోచుకున్నారని పేర్కొన్నారు సన్న బియ్యం లబ్ధిదారుడు కోల సంజీవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల కలెక్టర్ సత్యప్రసాద్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తమ ఇంట్లో భోజనం చేసే భాగ్యం లభించిందన్నారు ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి వల్ల సాధ్యమైందన్నారు ఇంతకుముందు ధనికులు తినే సన్నబియ్యం తమలాంటి పేదవారు తింటున్నారని తెలిపారు ఇప్పుడు దుకాణాల్లో కొనుగోలు చేయకుండానే రేషన్ షాప్ ల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం అందించడం అభినందనీయమన్నారు.

## రాజన్న ఆలయ విస్తరణకు

# ప్రజా ప్రభుత్వం శ్రీకారం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం**

**- హాజరైన దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ వైలజా రామయ్యార్**

**- 15న తుది ప్రణాళిక తయారీకి రాజన్న ఆలయంకు ఉన్నతాధికారులు**

వేములవాడ, ప్రభాతవార్త:





కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయ విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ పనులపై దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, దేవాదాయ శాఖ ఓఎస్డి సోమరాజు సమక్షంలో సమావేశం నిర్వహించి, కమిషనర్ శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సందీప్ కుమార్ జా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించి, నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్కిటెక్ట్‌చే తయారు చేయబడిన ఆలయ విస్తరణ పనులకు సంబంధించిన నమూనాను పరిశీలించి, కొన్ని మార్పులు, చేర్పులు రెండు రోజులలోగా చివరి ప్లాన్ తయారు చేయాల్సిందిగా ఆదేశించారు. పనులను చేపట్టేందుకు ఆర్అండ్‌బి, దేవాదాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 15న దేవాదాయ శాఖ కమిషనర్, ఆర్అండ్‌బి అధికారులతో పాటు కలిసి రాజన్న ఆలయాన్ని పర్యటించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి పర్యటన తదుపరి చివరి ప్లాన్‌పై తగు సూచనలు, మరో విషయంలో మరోసారి శృంగేరి పీఠం వారి వద్దకు వెళ్లి నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 20 తేదీ లోపు పీఠాధిపతి సూచనలు తీసుకొని 21న టెండర్ ప్రక్రియ చేపట్టేందుకు ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

**రాజన్న దర్శనాలకోసం ప్రత్యేక ఏర్పాట్లు**

రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించకుండా జూన్ 15 నుంచి శ్రీ బీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు దర్శనములు, అభిషేకాలు, అన్నపూజలు, కోడె మొక్కుబడి జరిపించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. జూన్ 10లోపు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు ఏర్పాటు, వేద పాఠశాల ముందు స్థలంలో శృంగేరీ శంకర మఠం ఖాళీ స్థలంలో తాత్కాలిక షెడ్ ఏర్పాటు చేసి అభిషేకాలు, నిత్య కల్యాణాలు నిర్వహించేందుకు వీలుగా తగు ఏర్పాట్లు చేసేందుకు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ సివిల్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాస రావు, దేవాదాయ శాఖ అడిషనల్ కమిషన్ స్థపతి, దుర్గాప్రసాద్, ఆలయ ఈవో కె.వినోద్, టి.రాజేష్, రఘునందన్, శరత్ కుమార్, సురేష్ తదితరులున్నారు.

# పోషణ పక్షం విజయవంతం చేయాలి

**-ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త:

పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాల నిర్వహణపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు, వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. పోషకాహారం ప్రాముఖ్యతపై విద్యార్థులకు క్విజ్, రంగోలి, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. యూనిసెఫ్ సహకారంతో పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం వల్ల అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు. హెల్త్, యోగ క్యాంపులు ఏర్పాటు చేయాలని, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే ఆ పిల్లలను ఎన్.ఆర్.సికి రెఫర్ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, పోషకాహార వంటల పోటీలు ఏర్పాటు చేయాలని అన్నారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పటినుండి శిశువు జన్మించిన తర్వాత గల వెయ్యి రోజుల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని అన్నారు. పోషణ పక్షం కార్యక్రమాలను ప్రతిరోజు ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. గృహ సందర్శనల ద్వారా పోషకాహార ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం పోషణ పక్షం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, మెప్మా పీడీ వేణుమాధవ్, డిటిడిఓ పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.





## జై బాపు భీమ్ జై సం విధాన్ మండల వ్యాప్తంగా ప్రచారం

రఘునాథపాలెం ఏప్రిల్ 8 ప్రభాత వార్త

రఘునాథపాలెం ల లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రోగ్రాం మీద చర్చించుకుని,కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలలో ఈ ప్రోగ్రాం తో పాటు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ తోపాటు గురించి సమావేశం జరిగినది. మండల కమిటీ కన్వీనర్ దీప్లా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు గారు ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు గారు పిఎసిఎస్ చైర్మన్ రఘునాథపాలెం చైర్మన్ తాత రఘురాం గారు అడక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ షెడ్యూల్1 1న ఈ కార్యక్రమం ప్రారంభించి కోయచిలక మూడు గంటలకు మొదలవుతుంది అదే రోజు రేగుల చిలక కోటపాడు చిమ్మపూడి .14.న ఈర్లపూడి దొనబండ లచ్చిరాం తండా కొర్లబోడు తండా 17.న పాపటపల్లి వితర్ బంజర జీకే బంజారా.19. వివి పాలెం వేపకుంట్ల చెరువుకొమ్ము తండా..21న మంగ్యా తండా కెవి బంజర మూల గూడెం రజబ్ అలీనగర్ ఎన్వి బంజర పంగిడి..23న సూర్య తండా రామ్యా తండా పుటాని తండా కుర్ర తండ వాంకుడు తండా 25.న బద్య తండా హర్యా తండా సుకిని తండా కొర్లబోడు తండా.27న బాబూజీ తండా గడ్డి కుంట రాముల తండా మల్లేపల్లి పరికల బోడు జింకల తండా..29న శివాయిగూడెం ఉదయ్ నగర్ మంచుకొండ బూడిదంపాడు మే.1న గణేశ్వరం చింతగుర్తి..3.5.25. రఘునాథపాలెం ముగింపు ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని మండల కమిటీ సూచించింది.

## వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి

### వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి

### డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతి బాయి

ఖమ్మం ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

జిల్లా లో పని చేస్తున్న ఎం.ఎల్.ఎచ్.పి. (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ల ) లకు విధి నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాలు, ఎయిడ్స్ ,లెప్రసీ, సంక్రమణ అసంక్రమణ వ్యాధుల నిర్వహణ, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమాలు చేపట్టి ప్రజల కు నివారణ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించాలని కోరారు. అలాగే వడదెబ్బ తగలకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రజలలో అవగాహన పెంచి జాగ్రత్తలు తీసుకొనే విధంగా చూడాలని తెలిపారు.ఓ పి తప్పని సరిగా చూడాలని, విధి నిర్వహణ లో అలసత్వం వీడి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. పి ఓ డాక్టర్ రామారావు మాట్లాడుతూ ఆమ్ (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ) లో అందుబాటులో యున్న (12) ఆరోగ్య సేవలు గురించి వివరించటం జరిగింది. పివో డాక్టర్ చందునాయక్ మాట్లాడుతూ రొటీన్ ఇమ్యూనైజేషన్ సెషన్ లు నిర్వహించడం, వాటిని ఈ విన్, యూ విన్ యాప్ నందు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు, పిఒ డాక్టర్ వెంకట రమణ , డెమో వి సుబ్రహ్మణ్యం, డి పి ఓ దుర్గ పాల్గొన్నారు.



## తాత్కాలికంగా సమ్మె విరమణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచాలి లేకుంటే మళ్ళీ పోరాటాలకు సిద్ధపడతారు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ .మంగళవారం ఏఎంసీ గోదాంలో చేనేత జోలి శాఖ అధికారుల సమక్షంలో కార్మిక సంఘాల నాయకులతో పాటు కార్మికుల సమక్షంలో చర్చలు జరిపారు.గత వారం నుండి పవర్లూమ్ కార్మికులు వార్పిన్ వైపని కార్మికులు ప్రభుత్వ చీరలకు కూలి నిర్ణయించాలని చేస్తున్న పోరాటం ఫలితంగా 10 శాతం యారన్ సబ్సిడీ అందించాలని, కార్మికులతోపాటు అనుబంధ రంగాల కార్మికులకు వర్తింపజేయాలని అన్నారు. వర్క టు ఓనర్ పథకాన్ని వెంటనే పూర్తి చేసి కార్మికులకు అందించాలని పాలిస్టర్ తగ్గించిన కూలి ఒప్పందం ప్రకారం ఇవ్వాలని కొత్త ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. 15 రోజుల్లో ప్రభుత్వ చీరల కూలీ నిర్ణయం 10 శాతం యారన్ సబ్సిడీ. విడుదల.పాలిస్టర్ కూలి పెంపు పై చర్చలు రాబోయే చీరలకు 10 శాతం యారన్ సబ్సిడీ కార్మికులతో పాటు అనుబంధంగా కార్మికులు అందజేస్తామని చేనేత జోలి శాఖ జె.డి ఎన్వి రావు గారి హామీతో తాత్కాలికంగా సమ్మెను విరమింప చేశారు .ఈ సమావేశంలో కోడం రమణ, సిరిమల్ల సత్యం, కుమ్మరి కుంట కిషన్ , ఉడుత రవి, మచ్చ వేణు, నక్క దేవదాస్ , గుండు రమేష్, బాస శ్రీధర్ ,వెలిగేటి శ్రీనివాస్ , వెజిగం సురేష్, బచ్చు సదానందం, అల్వాల భాస్కర్ ,కార్మికులు పాల్గొన్నారు

## మహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మహిళా సంఘాల ద్వారా ఎరువుల , విత్తనాల డీలర్ షిప్ దుకాణాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సంఘాలలో అర్హులైన వారిని గుర్తించి వారిచే ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎరువులు విత్తనాల షాపులు నడిపే వారికి బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా, స్వంత గోడౌన్ లేదా అద్దెకు తీసుకున్న గోడౌన్ , ఎరువులు, విత్తనాల లైసెన్స్ సర్టిఫికెట్ అవసరం ఉంటుందని అన్నారు. మహిళా సంఘాలకు ఎరువులు, విత్తనాల డీలర్ షిప్, షాపుల ఏర్పాటు అవసరమైన లైసెన్స్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘం పూర్తి వివరాలు తీసుకుని ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటు లైసెన్స్ కోసం మండల వ్యవసాయ అధికారినీ సంప్రదించాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతి మండలంలో 2 ఎరువులు విత్తనాల షాపులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటయ్యేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటుకు అవసరమైన గోదాం తో కూడిన భవనాల అద్దె స్వీకరించాలని అన్నారు. మహిళా సంఘాల్లో బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా సర్టిఫికెట్ ఉన్న మహిళలు ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన లైసెన్స్ సర్టిఫికెట్ వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తారని కలెక్టర్ తెలిపారు. రాబోయే పంట సీజన్ ముందు ఈ షాప్ ల ఏర్పాటు చేస్తే ఎరువులు కేటాయింపు జరుగుతుందని అన్నారు. ఈ పాస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయం గురించి శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, వివిధ మండలాల ఏ.పీ.ఎం.లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల జూనియర్ కళాశాలలో చేరుటకు మే 10న ప్రవేశ పరీక్ష

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 08, ప్రభాతవార్త :

తెలంగాణ గురుకుల (రెసిడెన్షియల్) జూనియర్ కళాశాలల్లో 202526 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంగ్లీష్ మీడియం) ఎంపీసీ, బైపిసి, ఎంఈసి గ్రూప్ లలో చేరుటకు మే 10న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1230 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ గురుకుల విద్యాలయ ఖమ్మం జిల్లా సమన్వయ అధికారిణి బి. రమ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇతర వివరాలు, హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకొనుటకు www.tgrjdc.cgg.gov.in వెబ్ సైట్ చూడాలని, 040 24734899, 9490967222, 8008118813 నందు సంప్రదించాలని బి. రమ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రసమయి కి ఆహ్వానం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలోని దాచారం గ్రామంలో ఆదివారం జరిగే రేణుకాదేవి జమదగ్ని మహర్షి కళ్యాణ మహోత్సవానికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ను మంగళవారం గ్రామస్తులు ఆహ్వానించారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయం లో ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమం లో కట్కూరి ప్రభాకర్,కట్కూరి ముత్యం,పోచయ్య,గజ్జెల దేవరాజు,రామచంద్రం,రాజయ్య,రాజనర్సు,బర్ల రమేశ్,తడకపల్లి రమేశ్, కట్కూరి నర్సయ్య,రాజు,గజ్జెల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని కందికట్కూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లో భాగంగా మంగళవారం హర్యానా మరియు తెలంగాణ భాషకు సంబంధించిన పదాలను మరియు వేషధారణ ను విద్యార్థులు ప్రదర్శించారు. మరియు వంటకాల గురించి కూడా విద్యార్థులు ప్రత్యక్షంగా చూపించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నున్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం ఒక మంచి ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అనువోజు రాజు, అంగన్వాడి ఉపాధ్యాయులు లక్ష్మీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా భాస్కర్ రెడ్డి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా కొమటిరెడ్డి భాస్కర్ రెడ్డి మంగళవారం నియామకమయ్యారు. హైదరాబాద్ లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆమోదంతో ఈ నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకముతో పదవి కట్టబెట్టినందుకు వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అధ్యక్షులు పేర్కొన్నారు.

## గజవాహనంపై శ్రీ రామచంద్రుడు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గోవింద నామస్మరణ మార్మోగింది. తొమ్మిది రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీరామచంద్రుడు గజవాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారికి మంగళహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీరామనవమి నుండి మొదలుకొని స్వామివారి బ్రహ్మోత్సవాలు తొమ్మిది రోజులపాటు కన్నుల పండుగ వగా సాగనున్నాయి.

## ఐదు శాతం వరకు ఇంటిపన్ను రాయితీ

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 8 ప్రభాతవార్త

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని కమర్షియల్ ఏరియాలో పర్యటించి 2025 26 ఆర్థిక సంవత్సరం నకు గాను ప్రాపర్టీ టాక్స్ చెల్లింపుదారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎర్లీ బర్డ్ స్కీం ని అమలు చేస్తుంది ప్రాపర్టీ టాక్స్ ముందుగా చెల్లింపు చేసినవారికి 5!! వరకు రాయితీ అవకాశం ఉన్నందున మార్చ్ 30 లోపు చెల్లించి ఈ ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా 5!! రాయితీని పొందవచ్చునని వివరిస్తూ కమర్షియల్ ఏరియాలో అసిస్టెంట్ కమిషనర్, రెవెన్యూ సిబ్బందితో కలిసి పర్యటించి టాక్స్ చెల్లింపుదారులకి వివరించడం జరిగినది.

## పెన్షన్ సవరణ రద్దుకు పోస్టు కార్డుల ఉద్యమం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పెన్షన్లకు కోతలు పెట్టే పెన్షన్ సవరణ రద్దు చేయాలని కేంద్రప్రభుత్వం ను కోరుతూ ప్రధానమంత్రి మోదీకి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు.మంగళవారం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘ కార్యాలయంలో జిల్లా ,డివిజన్,మండల శాఖల ప్రతినిధులు సమావేశమై ప్రధానమంత్రి మోదీకి పోస్టు కార్డులపై వినతులు రాసిన పెన్షనర్లు పోస్టల్ డబ్బాలో పోస్టు కార్డులు వేశారు.అనంతరం రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పాత పెన్షన్ దారులకు హాని చేసే పెన్షన్ సవరణ బిల్లును 20252026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక సభలో ఆమోదింప చేసుకోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.ఈ బిల్లు చట్ట రూపములోకి రాగానే కేంద్రప్రభుత్వం అమలుచేస్తే రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అమలు చేస్తాయి.ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలోని పెన్షనర్లు కూడా తీవ్రంగా నష్టపోతారని ,పెన్షనర్ల కడుపుకొట్టే ఈ పెన్షన్ బిల్లు సవరణ ను వెంటనే రద్దు చేయాలని,సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి మోదీని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కోరారు.రద్దు చేయని పక్షం లో ఉద్యమ కార్యాచరణకు నిర్ణయిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,నాయకులు భీమయ్య,నారాయణ,దేవేందర్ రావు,కరుణ,విజయలక్షి ్మ,జిల్లా, డివిజన్, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోల్వాయ్ శ్రీ సీతారామ దేవాలయంలో ఘనంగా శతఘటాభిషేకం

బీర్పూర్ ప్రభతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కోల్వాయి గ్రామంలోని శ్రీ సీతారాముల దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు చాలా ఆనందంగా అంగరంగ వైభవంగా స్వామివారికి 108 కళాశాలతో శతఘట అభిషేక కార్యక్రమాన్ని వేదం మధ్యలో భక్తజన సందోహం హనుమన్ స్వాముల ఆనంద రామా సంకీర్తన మధ్యలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు శతఘటభిషేకం కార్యక్రమం నిర్వహించినట్టు ఆలయ అర్చకులు లవ కుమార్ , కుష కుమార్ తెలియజేశారు. బ్రహ్మోత్సవాల భాగంగా ఆలయంలో స్వామివారిన దర్శించుకోవడానికి జన సందోహం తరలివస్తున్నట్టు తెలిపారు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజు భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

## ఎస్.ఎస్.సి స్పాట్ రెమ్యునరేషన్ రేట్లను రెట్టింపు చేయాలి

ఎస్టీయు నాయకుల డిమాండ్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎస్ఎస్సి పరీక్ష పత్రాల మూల్యాంకన భత్యాన్ని, అలాగే సిబ్బందికి చెల్లించే గౌరవ వేతనం వెంటనే రెట్టింపు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్.టి.యు) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ పాఠశాల విద్యాశాఖను కోరారు.ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారి కే. రాము కు ఒక వినతిపత్రం సమర్పించారు.జీవో నెంబర్ 18 ద్వారా స్పాట్ రేట్లు అమల్లోకి వచ్చి ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు పెంచకపోవడం ఆశాస్రీయం అన్నారు.స్పెషల్ అసిస్టెంట్లకు సైతం రవాణా భత్యం, దినసరి భత్యం టి ఏ, డి ఏ చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో లాగా స్పాట్ ముగిసే రోజునే రెమ్యునరేషన్ నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మంగళవారం రోజున జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈవీఎం గోడౌన్ ను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఎమ్మార్వో రాంమోహన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి మంగళవారం హనుమాన్ చాలీసా

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గత ఆరువారాలుగా జరుగుతున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ఈరోజు ఘనంగా ముగిసింది వందలాదిమంది భక్తులు మాతలు పాల్గొని భక్తి పార వశ్యంలో మునిగినారు. హనుమాన్ చాలీసా పారాయణముల ఎంతో భక్తితోపాటు ఆత్మవిశ్వాసం కలుగుతుందని భక్తులు నమ్ముతారు. ప్రముఖ గాయకుడు నరేంద్ర శర్మ దంపతులు హనుమాన్ చాలీసా పారాయణం చేస్తుంటే భక్తులు అనుకరిస్తున్నారు. భక్తులందరికీ అల్పాహారంతో పాటు సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బట్టు సుధాకర్, కొత్త మొహన్, వీరభతిని శ్రీనివాస్, కొత్తపెల్లి శ్రీనివాస్, అనంతుల ప్రేమ్ కుమార్, ఎర్ర రంజిత్ కుమార్, రావికంటి రాములు, జెశెట్టి రాజశేఖర్, మానుక సంతోష్, నూనె రాధాకృష్ణ, బేతి కృష్ణారెడ్డి, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి విద్యార్థిని ఎంపిక

కొడిమ్యాల, ప్రభాతవార్త:



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న యువిక2025 యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని కోలకాని అశ్విని ఎంపికైనది. దేశవ్యాప్తంగా ఇస్రోకు చెందిన 8 పరిశోధన కేంద్రాలలో మే నెలలో 12 రోజులపాటు జరగనున్న అంతరిక్ష విజ్ఞానానికి సంబం ధించిన శిక్షణ కార్యక్రమానికి ఆదర్శ పాఠశాల విద్యార్థిని అశ్విని హైదరాబాదులోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్లో జరిగే శిక్షణకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లత తెలిపారు. ఆన్లైన్ పోటీ, చదువులో చూపిన ప్రతిభ ఆధారంగా తెలంగాణ రాష్ట్రం నుండి 12 మంది విద్యార్థులలో అశ్విని ఎంపికైందని అన్నారు. ఇస్రో యువిక కార్యక్రమానికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ బి. లావణ్య సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేశారు. అశ్విని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

### పాఠశాలలో ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతోనే ఎంపికయ్యాను : అశ్విని

ఇస్రో యువిక కార్యక్రమానికి గ్రామీణ ప్రాంతానికి చెందిన నేను ఎంపిక కావడం ఆనందంగా ఉందని, ఇస్రో గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించినందుకు సంతోషంగా ఉంది. పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్ల ఈ కార్యక్రమానికి ఎంపికయ్యాను.

## సన్న బియ్యం పంపిణీ తో లబ్ధిదారుల్లో సంతోషం

సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం విప్లవాత్మకమని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో మంగళవారం సన్న బియ్యం లబ్దిదారుడు కోల సంజీవ్ ఇంట్లో సన్న బియ్యంతో వండిన అన్నం కలెక్టర్, ఎమ్మెల్యే తిన్నారు. సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్నబియాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం ఎక్కువగా సాగయ్యేలా ప్రోత్సహిస్తుందని, రైతులు ఈ సాగుపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. సన్న రకం పండించిన వారికి క్వింటాలుకు 500 బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నదని, అన్ని వర్గాల సంక్షేమ లక్ష ్యమమే లక్ష ్యంగా పయనిస్తున్నదని వారు తెలిపారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందించి తీరుతామని, పేద ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. శ్రీమంతులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వాన్నిదని, పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి వినూత్నంగా ఆలోచన చేసి సన్నబియ్యం పథకాన్ని అమలు చేయడం తో పేద ప్రజల మనసును దోచుకున్నారని పేర్కొన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుడు కోల సంజీవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల కలెక్టర్ సత్యప్రసాద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తమ ఇంట్లో భోజనం చేసే భాగ్యం లభించిందన్నారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి వల్ల సాధ్యమైందన్నారు. ఇంతకుముందు ధనికులు తినే సన్నబియ్యం తమలాంటి పేదవారు తింటున్నారని తెలిపారు. ఇప్పుడు దుకాణాల్లో కొనుగోలు చేయకుండానే రేషన్ షాప్ ల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం అందించడం అభినందనీయమన్నారు.

## విద్యార్థులు ఇష్టపడు చదువుకోవాలి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి

ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




విద్యార్థులు ఇష్టపడే చదువుకొని ఉన్నత స్థానం లో ఉన్నప్పుడే తల్లిదండ్రుల కలలు నెరవేర్చిన వారు అవుతారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేర్కొన్నారుఅల్ఫోర్స్ జూనియర్ కళాశాల జగిత్యాల విద్యార్థుల వీడ్కోలు వేడుకలలో మంగళవారం ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత తెలంగాణ రాష్ట్ర విద్యా కుసుమం డా.వి.నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూవిద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చి సమాజంలో ఉత్తమ స్థానంలో స్థిరపడి మంచి పేరు సంపాదించుకొని ముందంజలో నిలవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక జగిత్యాలలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు వేడుకల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ శుభాభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శింశించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి

# అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన నిందితులను కఠినంగా శిక్షించాలి

సారంగాపూర్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం లోని మోరుపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన నిందితులను కఠినంగా శిక్షి ంచాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పూడూరి శోభన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఇలాంటి చర్యలకు పాడుపడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచాలని అన్నారు. గత నెలలో సారంగాపూర్ మండలంలోని నాగునూరులో విగ్రహానికి అవమానం పరిచిన నిందితులను గుర్తించగా ఆ సంఘటన మరువకముందే ఇలాంటి చర్యలకు పాల్పడం దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న నిందితులపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శాతరాజు లక్ష్మీ ్మరాజ్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేర మహేష్. నాలువల ప్రవీణ్, శతరాజ్ ధర్మయ్య, చిట్యాల మల్లయ్య, జంగం రవీందర్,మేకల లచ్చయ్య, మనోహర్ హరీష్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ వాల్ రైటింగ్ ద్వారా మహాసభలు విజయవంతం చేయాలని పిలుపు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తిప్పన్నపేట గ్రామంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న వరంగల్ లో జరగనున్న రజతోత్సవ మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ తిప్పన్నపేటలో వాల్ రైటింగ్ ను ప్రారంభించిన జగిత్యాల మాజీ జడ్పీ ఛైర్మన్ దేవా వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వరంగల్ లో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు

## అభివృద్ధి ప్రదాన లక్ష్యం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్దే ప్రదాన లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే కుమార్ పేర్కొన్నారు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు పై స్పందించిన ఎమ్మెల్యే సంజయ్: సీఎం రేవంత్ రెడ్డి తో కలసి పని చేస్తున్నాం..ప్రభుత్వం పటిష్టంగా ఉండాలని సీఎం.. జగిత్యాల అభివృద్ధి కావాలనే ఆలోచనలో ఉన్నాం..అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారు.. కాంగ్రెస్ పార్టీ మరో సారి ఎంపీ సీటు అవకాశం కల్పించింది.. ఆ సమయం లో నా కోసం అసెంబ్లీ ఎన్నికల్లో పని చేసిన ఇద్దరు ఎంపీపీలు, మున్సిపల్ ఛైర్మన్, 23 మంది సర్పంచులను చేర్చుకున్నారు..ప్రభుత్వం అన్ని రకాలుగా చూసుకుంటామని చెప్పి ఎంతో మంది బిఆర్ఎస్ నాయకులను పార్టీ లో చేర్చుకున్నారు..గత ఎన్నికల్లో చివరి ఎన్నికలు అని జీవన్ రెడ్డి చెప్పారు.. మరి పార్టీ భవిష్యత్తు కోసం సీఎం చేర్చుకోవడం లో తప్పేముంది..పెద్దలు జీవన్ రెడ్డి ఎందుకు అసహనం వ్యక్తం చేయడం..? గతం లో పార్టీ చేరికలు ప్రోత్సహించలేదా అని పేర్కొన్నారు

## పొట్యాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

అంతర్గాం మండలం పొట్యాల గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ నీరజ వెంకటేష్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు అయోధ్య సింగ్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ్ఛచెర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, ఉరిమెట్ల రాజలింగు, కొత్తపల్లి రాజు, శ్రీహరి, శ్రీను, సంతోష్, శ్రీనివాస్, శ్యాం తదితరులున్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు విశ్రమించకుండా పోరాడుతా

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు విశ్రమించకుండా పోరాడుతానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. దేశ వ్యాప్తంగా సింగరేణితోపాటు కోల్ ఇండియా పరిధిలోని బొగ్గు గనుల్లో సుధీర్ఘ కాలం కష్టించి పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చాలీచాలని ఫించన్ అందిస్తున్నారని, వారికి ఫించన్ పెంపుదల చేసే వరకు పోరాడుతానని తెలిపారు. బొగ్గు గని కార్మికులకు వస్తున్న తక్కువ ఫించన్ ను పెంచాలని కోరుతూ లోక్ సభలో జీరో అవర్‌లో ఈ అంశాన్ని ఎంపీ అత్యవసర సమస్యగా ప్రస్తావనకు తీసుకువచ్చారు. 1989లో అప్పటి కేంద్ర మంత్రి, కాకా వెంకటస్వామి బొగ్గు గని కార్మికులకు ఫించన్ సౌకర్యాన్ని తీసుకువచ్చారని, అప్పటి నుంచి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఫించన్ పెంపుదల చేయాలని నిబంధనలున్నా వాటి గురించి పట్టించుకోవడం లేదని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే స్పందిస్తూ బొగ్గు గని కార్మికులకు సంబంధించిన ఫించన్ స్కీమ్ ను ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సమీక్ష చేయాలని నిబంధనలున్నాయని అంగీకరించారు. అయితే 1989లో ఈ స్కీమ్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు ఫించన్ సవరణ జరగలేదని స్పష్టం చేశారు. కోల్మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కు 203132 నాటికి రూ.47,961 కోట్ల లోటు ఉండబోతుందని మంత్రి పేర్కొన్నారు. కాగా ఈ ఫించన్ లోటు సమస్యను పరిష్కరించడానికి, రిటైర్డ్ కార్మికులకు న్యాయమైన ఫించన్ అందించడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

## 2వ గనిలో ఇసుక నింపే పనులు ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ గనిలలో గుళాయిలలో బొగ్గు తీసిన తర్వాత గతంలో బూడిదను నింపిన యాజమాన్యం, బూడిద సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భంగా యాజమాన్యం ఇసుకను నింపేందుకు నిర్ణయం తీసుకుందని ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచ్ సహాయ కార్యదర్శి రంగు శ్రీను తెలిపారు. అందులో భాగంగా మంగళవారం నుంచి జనగామ గ్రామ శివారులో ఉన్న గోదావరి నదిలో నుండి ఇసుకను లారీల ద్వారా రవాణా చేసేందుకు యాజమాన్యం పనులు ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఫిట్ సెక్రటరీలు పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్నలు కొబ్బరి కాయలు కొట్టి ఇసుక స్టవింగ్ యార్డ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ యాజమాన్యం గనుల్లో ఇసుకను నింపేందుకు తొందరగా నిర్ణయం తీసుకున్నందుకు ఎఐటియుసి యూనియన్ పక్షాన ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్, 1 గ్రూప్ ఏజంట్ ఎల్.రమేష్, ఇతర అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ అల్లావుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సర్వే ఆఫీసర్ వెంకట్రావు, వర్క్స్ మెన్ ఇన్‌స్పెక్టర్ పి.రవి తదితరులున్నారు.

## ఒకరికి జైలు..రూ.3వేల జరిమానా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

2017 సంవత్సరంలో గోదావరిఖని అడ్డగుంటపల్లికి చెందిన ఓ దళిత మహిళను కులం పేరుతో దూషిస్తూ, ఆమెను శారీరకంగా వాడుకోవాలనే ఉద్దేశ్యంతో ఇబ్బందులు పెట్టిన రాజీవ్ కాలనీకి చెందిన ఆవుల మల్లయ్యకు ఒక సంవత్సరం ్కజెలు శిక్ష, 3వేల రూపాయల జరిమానా విధిస్తూ కరీంనగర్ ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి నీలిమ తీర్పునిచ్చారు. అప్పటి నుంచి కరీంనగర్ ఎస్సీ, ఎస్టీ కోర్టులో విచారణ జరుగగా,!! కోర్టు కానిస్టేబుల్ మహేందర్, ఎఎస్ఐ తిరుపతి రావులు కేసుకు సంబంధించిన సాక్షాదారాలను కోర్టులో ప్రవేశ పెట్టగా కేసు నిరూపించగా, దీంతో జడ్జి నీలిమ ఆవుల మల్లయ్యకు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడిరచారు. సాక్షాదారాలను కోర్టులో ప్రవేశ పెట్టి నిందితునికి శిక్ష పడేలా చేసిన కోర్టు కానిస్టేబుల్ మహేందర్, ఎఎస్ఐ తిరుపతి రావులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ్ఝరా, పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అభినందించారు.

## రామ దండు నూతన కార్యవర్గం ఎన్నిక

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున రామదండు నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా కొంజర్ల వెంకటయ్య,రఘువీర్ సింగ్, అధ్యక్షులుగా లోక జలపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా బండి రాజయ్య, మెండే మల్లేశం,కోశాధికారిగా అమరగాని పురుషోత్తం,కనపర్తి భాను చందర్, ప్రధాన కార్యదర్శిగా పొలాగాని సతీష్,సహాయ కార్యదర్శిగా నాడెం శ్రీధర్,గౌరవ సలహాధారుగా మేర శ్రీనివాస్,లోక రవీందర్ రెడ్డి,బండి స్వామి, తాటికొండ వేణు,గంగిపెల్లి విద్య సాగర్,మల్లెత్తుల కనకయ్య, ఆర్గనైజేయింగ్ కమిటీ కనపర్తి రాజేష్,కొండ సత్యం,కనపర్తి ఉపేందర్ లను ఏకగ్రీవంగా ఎన్ను కోన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పీఎం సూర్య ఘర్ పథకంపై పెద్దపల్లి జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సోలార్ విద్యుత్‌పై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రెడ్కో ద్వారా పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బీజ్లి యోజన పథకం అమలు చేస్తున్నామని, ఈ పథకం క్రింద ప్రజలు స్వచ్ఛందంగా ఇంటిపై రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. ఇంటిపై 2 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 150 యూనిట్ల వరకు, 3 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 300 యూనిట్ల వరకు ప్రతి నెలా ఉచితంగా విద్యుత్ పొందవచ్చని అన్నారు. ఇంటి పై ఏర్పాటు చేసుకునే రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ కు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, కిలో వాట్‌కు 30 వేలు , 2 కే డబ్ల్యూకు 60 వేలు, 3 కేడబ్ల్యూకు 78 వేల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం రెడ్కో ద్వారా అందించే వివిధ సబ్సిడీలను వివిధ శాఖల అధికారుల ద్వారా సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.!! సోలార్ ప్లాంట్‌ను మన ఇంటిపై ఏర్పాటు చేసుకోవడం ద్వారా మనకు ఉచిత విద్యుత్ అందుతుందని, మన అవసరాలకు మించి అధికంగా విద్యుత్ ఉత్పత్తి చేసే సమయంలో గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా మనకు ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డిఆర్‌డిఓ కాలిందిని, ఎల్‌డిఎం వెంకటేష్, సంబంధిత అధికారులు, విద్యుత్ శాఖ ఏఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## 37వ డివిజన్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 37వ డివిజన్ పరిధిలో యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ముఖ్య అతిథిగా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, తాజా మాజీ కార్పొరేటర్లు కొలిపాక సుజాత, కొమ్ము వేణు, సీనియర్ నాయకులు నాయిని ఓదెలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నజీముద్దీన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేంటం ఉదయ్ రాజ్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బూర్ల శ్రీనివాస్, బొంతల లచ్చన్న, అబ్బు, బిల్ల కొమురన్న, పబ్బతి లక్ష ్మ రెడ్డి తదితరులున్నారు.

## ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతీ ఒక్కరికీ 5 కిలోల సన్నబియ్యం అందజేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఒక్కరికీ 5 కిలోల సన్నబియ్యం అందజేస్తుందని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రేషన్ షాప్ దుకాణాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సంక్షేమం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. ముఖ్యంగా ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం అందించబడుతోందని, ఇది సామాజిక సమానత్వానికి ప్రధాన ఉదాహరణ అని పేర్కొన్నారు. దీని ఫలితంగా ప్రతీ పేదవానికి ఆహార భద్రత లభించిందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి పేద కుటుంబానికి ఈ సమాచారం సులభంగా అందాలంటే, ప్రధానమంత్రి మోడీ చిత్రపటాన్ని ప్రతి రేషన్ షాపు వద్ద ఏర్పాటు చేయాలని డీలర్లను ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలసాని సత్యం గౌడ్, మాడ అనిల్ రెడ్డి, గుడి శంకర్ రెడ్డి, బాధవత్ అనిల్ నాయక్, మాడ ప్రభాకర్ రెడ్డి, మట్ట విష్ణు రెడ్డి, ఆవుల విజయ్ పాల్, పసుల రాజశేఖర్ రెడ్డి, అలకుంట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.